జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ సోమవారం 16 మార్చి 2026 సంపుటి : 01 సంచిక : 53 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రమ సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# మోగిన నగారా

బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించిన భారత ఎన్నికల సంఘం

అసోం: ఏప్రిల్ 9న పోలింగ్, కౌంటింగ్ మే 4న ఉంటుంది

కేరళ: పోలింగ్ ఏప్రిల్ 9, కౌంటింగ్ మే4న.

తమిళనాడు: పోలింగ్ ఏప్రిల్ 23, కౌంటింగ్ మే 4న.

బంగాల్: పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో ఉంటుంది. కౌంటింగ్ మే 4.

పుదుచ్చేరి: పోలింగ్ ఏప్రిల్ 9 , కౌంటింగ్ మే 4న

*దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోంతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఆదివారం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ అన్ని ప్రాంతాల్లో మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. వివరాల్లోకి వెళితే, పశ్చిమ బెంగాల్‌లోని 294 స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23న తొలి దశ, ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ నిర్వహిస్తారు. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. ఇక అసోం (126), కేరళ (140), పుదుచ్చేరి (30) అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది.*

2

## డ్రగ్స్ వంటి ఘటనల్లో ఎవరున్నా
# ఉపేక్షించేది లేదు

- వ్యక్తులు, నేతల బలహీనతలు, తప్పులకు పార్టీ నష్టపోయే పరిస్థితి రానివ్వొద్దు
- సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం, షోకాజ్ నోటీసులు
- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌పై డ్రగ్స్ ఆరోపణలు
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశాలిచ్చిన పార్టీ అధిష్టానం



**అమరావతి**

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ పై వచ్చిన ఆరోపణలపై తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ పట్టుబడిన అంశంపై నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. పుట్టా మహేశ్‌పై వచ్చిన ఆరోపణలను సీఎం సీరియస్‌గా తీసుకున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఇప్పటికే ఆయన్ను అధిష్ఠానం ఆదేశించింది. ఈ ఘటనపై మహేశ్‌కు నోటీసులు ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావును చంద్రబాబు ఆదేశించారు. డ్రగ్స్ వంటి ఘటనల్లో ఎవరున్నా ఉపేక్షించేది లేదన్నారు. వ్యక్తులు, నేతల బలహీనతలు, తప్పులకు పార్టీ నష్టపోయే పరిస్థితి రానివ్వొద్దని చెప్పారు. హైదరాబాద్‌లోని మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తోపాటు రితేశ్‌రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డిలకు - మిగతా3లో



# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

- నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- మానసిక ప్రశాంతతతో
- అత్యుత్తమ ఫలితాలు సాధించండి
- బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు మంత్రి సవిత పిలుపు

**అమరావతి**

పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల - మిగతా3లో

## రాహుల్ గాంధీ భారత్‌ను, ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నారు



- బీజేపీని, ప్రధానిని వ్యతిరేకించే క్రమంలో, దేశాన్నీ రాహుల్ వ్యతిరేకిస్తున్నారు
- దేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే ఏఐ సదస్సు వద్ద కాంగ్రెస్ నిరసన
- ఏఐ సదస్సు వ్యక్తిగత రాజకీయాలు చేసుకునే ప్రదేశమా?



## కాన్షీరామ్‌కు ‘భారతరత్న’ ఇవ్వండి

- ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ
- భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్ కొనియాడారు
- తన ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారు



## విదేశాల్లో ఉన్న సొంత పౌరుల రక్షణలో భారత్ మేటి

- అంతర్జాతీయ మీడియా ప్రశంసలు
- తమ పౌరులనే కాకుండా, అత్యవసర సమయాల్లో విదేశీయులను సైతం సురక్షితంగా తరలించి భారత్ తన మానవతా దృక్పథాన్ని, అంతర్జాతీయ సంఘీభావాన్ని చాటుకుంటోంది
- వేగవంతమైన దౌత్యపరమైన చర్చలు, ప్రభుత్వ ఏజెన్సీల మధ్య అద్భుతమైన సమన్వయం, సమర్థవంతమైన సైనిక లాజిస్టిక్స్‌తో వేలాది మంది భారతీయులను ప్రమాదకర పరిస్థితుల నుంచి సురక్షితంగా స్వదేశానికి చేర్చగలిగింది

# లక్షన్నర ఎకరాలకు మోక్షం!

- దేవుడి భూములపై ప్రభుత్వం కసరత్తు
- దేవుడి భూముల్లో ఇతరులవి లక్షన్నర ఎకరాల పైనే
- 2011లో ఏడాపెడా నిషేధిత జాబితాలో చేర్చేసిన వైనం
- వాటికి మోక్షం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు



**అమరావతి**

దేవుడి భూముల్లో 1.5 లక్షల ఎకరాల పేదల ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను త్వరలోనే ప్రభుత్వం చేపట్టనుంది. ఈ మేరకు కసరత్తు చేస్తోంది. 2011లో దేవాదాయ శాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో చేర్చే కార్యక్రమంలో ఇతరులకు చెందిన భూములను కూడా ఇందులోకి చేర్చారు. దీంతో యాజమానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ భూముల తమవంటూ సంబంధిత పత్రాలతో ఎంతోమంది భూ యజమానులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వాటికి ఎన్‌వోసీ (నిరభ్యంతర ధ్రువపత్రం) జారీ చేసేందుకు - మిగతా3లో



## ఎలక్షన్ నోటిఫికేషన్‌కు ముందు మమత కీలక ప్రకటన

- పురోహితులు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనం పెంపు
- హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌లకు గుడ్ న్యూస్
- రూ.500 చొప్పున గౌరవ వేతనాన్ని పెంచిన దీదీ

# ఆస్పత్రులలో ఏఐ సాయంతో వైద్య సేవలు

**గుంటూరు :** ఏపీ ప్రభుత్వం ఏఐ సాయంతో వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. 18 ప్రభుత్వాసుపత్రుల్లో సుమారు 40 పరికరాల ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద సరికొత్త ఆవిష్కరణల ద్వారా వైద్య సేవల్లో కీలకమైన స్క్రీనింగ్, కన్ఫర్మేషన్ పరీక్షలు చేస్తున్నారు. ఈ మేరకు తక్కువ సమయంలో వ్యాధులు ఖరారు చేయడం, అత్యుత్తమ వైద్యం అందిచొచ్చని చెబుతున్నారు అధికారులు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ సేవల్ని అందుబాటులోకి తీసుకురావాని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తం గా 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో 18 స్టార్టప్ సంస్థలతో కలిసి వైద్య పరీక్షలు, ఇతర సేవల్ని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏఐ సేవలతో అతి తక్కువ సమయంలో వ్యాధి నిర్ధారణ, రోగులకు చికిత్స అందించే సమయం కూడా ఆదా అవుతుందంటున్నారు. విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రులు.. పార్వతీపురం, రాజానగరం, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, సత్తెనపల్లి ప్రాంతీయ ఆసుపత్రి, తెనాలిలోని జిల్లా ఆస్పత్రి, ఇతర చోట్ల పైలట్ ప్రాజెక్టు విధానంలో ఈ సేవల్ని ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా వీటి ఫలితాలను విశ్లేషించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదక ఇస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు.వ్యాధుల్ని ప్రాథమిక పరీక్షలతో గుర్తించి.. తక్కువ సమయంలో మెరుగైన వైద్యసేవలు అందించొచ్చు. డాక్టర్లు, పేషెంట్ల మధ్య సంభాషణ రికార్డు చేస్తారు ఏఐ అప్లికేషన్ల సాయంతో పరీక్షలు చేసి ప్రాథమిక దశలోనే సమస్యల్ని గుర్తిస్తున్నారు. ఆయా ఆస్పత్రుల్లో క్యాన్సర్ గుర్తింపు, క్షయను గుర్తించడానికి, షుగర్,



కిడ్నీ, థైరాయిడ్, రక్తపరీక్షలు కూడా ఏఐ ఆధారిత పరికరాలతో చేస్తున్నారు. గుండె సమస్యలు, ఐసీయూలో ఉన్నవారికి బీపీ, పల్స్, టెంపరేచర్, ఆరోగ్య పరిస్థితి పర్యవేక్షణ లాంటి మరికొన్ని చోట్లో అందుబాటులో ఉన్నాయి. ఏఐ సాయంతో ఏపీ ప్రభుత్వం వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు మంత్రి సత్యకుమార్. రాష్ట్రంలో ఎంపి క చేసిన 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒకేసారి 40 పరికరాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు.

విశాఖపట్నంలో 'పింక్ సఖి శారీ వాక్' నిర్వహించారు.. క్యాన్సర్‌పై అవగాహన కలిగించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ వాక్‌ను రాహుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు బీచ్ రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వాక్‌కు సినీ నటి, లైఫ్ ఎగైన్ సంస్థ వ్యవస్థాపకురాలు గౌతమి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఈ అవగాహన ర్యాలీలో నగరానికి చెందిన మహిళలు భారీగా పాల్గొన్నారు.

# వైసీపీకి అలేఖ్య బాణం...

విజయవాడ : నందమూరి తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి పొలిటికల్ ఎంట్రీ పై అప్పుడే అనేక రకాల చర్చలు ప్రారంభం అయ్యాయి. ఏమో రాజకీయాల్లోకి రావచ్చు అన్న మాటలతో నందమూరి అభిమానులతో పాటు టిడిపి మద్దతుదారులలో ఒక ఆసక్తిని రేకెత్తించింది. రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్నట్లు అలేఖ్య రెడ్డి ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. అయితే ఆమె వైసీపీ మాజీ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డికి సమీప బంధువు. దీంతో ఆమె పొలిటికల్ ఎంట్రీ పై భిన్న కామెంట్స్ వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు అలేఖ్య రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఒకరకమైన గందరగోళానికి దారితీస్తున్నాయి. తారకరత్న మృతి చెంది మూడేళ్లు అవుతోంది. అయితే ఆమెకు అత్తింటి వారి నుంచి ఆశించిన స్థాయిలో మద్దతు లేదని ఆమె మాటల్లోనే అర్థమవుతోంది. అదే సమయంలో చంద్రబాబు, బాలకృష్ణ విషయంలో ఆమె సాఫ్ట్ గానే ఉన్నట్లు కనిపిస్తున్నారు.లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న తారకరత్న అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. కానీ ఆయన భార్య అలేఖ్య రెడ్డి మాత్రం ఒంటరిగానే ఉంటున్నారు. ఈ క్రమంలో తాజాగా కొన్ని ఇంటర్వ్యూలో రాజకీయపరమైన ప్రకటనలు చేశారు. ఆమె నందమూరి వారి కోడలు కావడంతో పొలిటికల్ ఎంట్రీ అనగానే టిడిపిలో అడుగుపెడతారని భావిస్తారు. కానీ అలేఖ్య రెడ్డి మాత్రం తాను రాజకీయాల్లోకి వస్తాను కానీ.. అందుకు ఏ పార్టీ సరైనది అని నిర్ధారించుకోలేదని చెప్పారు.అలేఖ్య రెడ్డిమాటలు చూస్తే మాత్రం ఆమె నందమూరి కుటుంబం పై అసంతృప్తితో ఉన్నట్లు కనిపిస్తున్నారు. అలేఖ్య రెడ్డిని పెద్దలకు ఇష్టం లేకున్నా ప్రేమ వివాహం చేసుకున్నారు తారకరత్న. కుటుంబ సభ్యుల సంపూర్ణ అంగీకారం లేకుండానే వారి వివాహం జరిగినట్లు ఆమె మాటల్లోనే అర్థమవుతోంది. అయితే ఇటువంటి అసంతృప్తితో ఉన్న క్రమంలో ఆమె పొలిటికల్ ఎంట్రీ ప్రకటన చేయడం మాత్రం ఆసక్తి రేపుతోంది. పైగా



విజయసాయిరెడ్డి సమీప బంధువు కావడం.. ఆయన ఆ కుటుంబానికి అండగా నిలుస్తుండడం చూస్తుంటే మాత్రం ఆయనతో కలిసి ఏదైనా నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈ అవకాశాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పకుండా తమకు అనుకూలంగా మార్చుకోగలదు. ఎందుకంటే ఇప్పటికే లక్ష్మీపార్వతిని ఇలానే టిడిపి నాయకత్వం పై ప్రయోగిస్తోంది.ఇప్పటికే లక్ష్మీపార్వతి చంద్రబాబు తో పాటు నందమూరి కుటుంబాన్ని టార్గెట్ చేసుకుంటూ వస్తున్నారు. చంద్రబాబుపై ఘాటు వ్యాఖ్యలు చేయాలంటే నందమూరి కుటుంబం పై సాఫ్ట్ కార్నర్ తో మాట్లాడుతుంటారు. అలాగే నందమూరి కుటుంబ సభ్యులకు కూడా విమర్శలు చేస్తుంటారు. జూనియర్ ఎన్టీఆర్ విషయంలో లక్ష్మీపార్వతి కన్నీరు కారుస్తుంటారు. అందుకే ఇప్పుడు అలేఖ్య రెడ్డిని పార్టీలోకి తీసుకొని.. టిడిపి నాయకత్వంతో పాటు నందమూరి కుటుంబాన్ని టార్గెట్ చేయవచ్చు. ఇటువంటి రాజకీయాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది అందివేసిన చేయి. అందుకే అలేఖ్య రెడ్డి పొలిటికల్ ఎంట్రీ ప్రకటన ఏపీలో హాట్ టాపిక్ అవుతోంది. ఆమె ప్రయాణం ఎలా ఉండబోతుంది? ఆమె ఎవరు వదిలిన బాణం అన్నది తెలియాల్సి ఉంది.

# ఇండియాలో ఫస్ట్... మారిటైమ్ షిప్‌బిల్డింగ్ అండ్ సిస్టమ్స్ సెంటర్

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు వేదిక అయింది. దేశీయ సముద్ర సాంకేతికత , రక్షణ రంగ ఉత్పత్తిని బలోపేతం చేసే దిశగా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో ప్రపంచంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ అండ్ సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటు కానుంది. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బోగోలు మండలం బంగాళాఖాతం తీరంలో ఈ కేంద్రాన్ని నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూమిపూజ నారా లోకేష్ చేతుల మీదుగా జరిగింది. దాదాపు 29.58 ఎకరాల విస్తీర్ణంలో మొదటి విడతగా చేపడుతున్న ఈ ప్రాజెక్టులో స్వయంప్రతిపత్తి కలిగిన నౌకల నిర్మాణం , పరిశోధన మరియు అభివృద్ధి , షిప్ మెయింటెనెన్స్ అండ్ రిపేర్ వంటి అత్యాధునిక సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఉండనున్నాయి. ప్రధానంగా రక్షణ, వాణిజ్య , తీరప్రాంత భద్రతా అవసరాల కోసం మానవరహిత ఉపరితల నౌకలు, అటానమస్ అండర్ వాటర్ వెహికల్స్ డిజైన్ చేయడం, నిర్మించడంపై ఈ కేంద్రం దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెరైన్ రోబోటిక్స్ వంటి అధునాతన సాంకేతికతలను ఇక్కడ వినియోగించనున్నారు.ఈ కేంద్రం ఏర్పాటుతో రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా భారీ ఊతం లభించనుంది. దీని ద్వారా దాదాపు 300 మందికి పైగా ఇంజనీర్లు, నేవల్ ఆర్కిటెక్టులు , ఇతర సాంకేతిక నిపుణులకు ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. అంతేకాకుండా, ఇక్కడి



ఎంఆర్‌ఓ ఫెసిలిటీ వల్ల స్థానిక మత్స్యకారుల బోట్లు, కోస్ట్‌గార్డ్ , నేవీ నౌకల మరమ్మతులు వేగంగా జరిగి, పనిదినాల నష్టం తగ్గుతుంది. మత్స్యకారులకు రియల్ టైమ్ ఫిష్ లొకేషన్ మ్యాప్స్, శాటిలైట్ వెదర్ అలర్ట్స్ వంటి సాంకేతిక సాయం కూడా అందనుంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే నెల్లూరు జిల్లా అంతర్జాతీయ సముద్ర సాంకేతిక చిత్రపటంలో కీలక స్థానాన్ని ఆక్రమిస్తుంది. అత్యాధునిక సెన్సార్ ఇంటిగ్రేషన్, నావిగేషన్ సిస్టమ్స్ మరియు రిమోట్ కంట్రోల్ టెక్నాలజీలతో రూపొందే ఈ నౌకలు సముద్ర నిఘా, మైన్ డిటెక్షన్ , లాజిస్టిక్స్ సపోర్ట్ వంటి కీలకమైన కార్యకలాపాల్లో దేశానికి రక్షణ కవచంలా మారనున్నాయి

## డ్రగ్స్ వంటి ఘటనల్లో ఎవరున్నా ఉపేక్షించేది లేదు

-మొదటిపేజీ తరువాయి

పాజిటివ్ వచ్చింది. మొయినాబాద్ అజీజ్‌నగర్‌లోని తన ఫామ్‌హౌస్‌లో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి వీకెండ్ పార్టీ ఏర్పాటు చేశారని దానికి పుట్టా మహేశ్ హాజరైనట్లు పోలీసు అధికారులు తెలిపారు.

### ఎంపీ పుట్టా మహేశ్‌కు షోకాజ్ నోటీసులు

ఎంపీ పుట్టా మహేశ్‌కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మొయినాబాద్ డ్రగ్స్ ఘటనను పార్టీ సీరియస్‌గా తీసుకున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై 5 రోజుల్లో లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. సమగ్ర నివేదిక వచ్చే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. మహేశ్ ఇచ్చే వివరణ ఆధారంగా అధిష్ఠానం చర్యలు తీసుకుంటుందని పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. మరోవైపు మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో 8 మందికి స్టేషన్ బెయిల్ లభించింది. ఎంపీ పుట్టా మహేశ్, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డి, రమేశ్, విజయకృష్ణ, శ్రవణ్‌కుమార్, శరత్‌కుమార్, ప్రియాంకకు స్టేషన్ బెయిల్ వచ్చింది. 8 మందికి నోటీసులిచ్చి వదిలేసిన పోలీసులు, డ్రగ్స్ కేసులో పైలట్ రోహిత్‌రెడ్డి, రితేష్‌రెడ్డి, నమిత్ శర్మ జడ్జి వద్దకు తరలించారు.

### నేను ఏ తప్పు చేయలేదు

తాజాగా హైదరాబాద్ మొయినాబాద్?లో శనివారం జరిగిన సంఘటనలో తనపై వచ్చిన కథనాలను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఖండించారు. పోలీసు విచారణ ముగించుకుని హైదరాబాద్?లోని తన నివాసానికి చేరుకున్న పుట్టా మహేష్ వీడియో ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. తాను ఎలాంటి వ్యక్తినో రెండేళ్లుగా ఏలూరు ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తలు అందరికీ తెలుసని తనకు ఎటువంటి దురలవాట్లు లేవని, ఏ తప్పు చేయలేదన్నారు. కేవలం ఒక స్నేహితుడు పిలిస్తే కలవడానికి మాత్రమే మొయినాబాద్ వెళ్లానని స్పష్టం చేశారు. కలిసి వచ్చే సమయంలో జరిగిన కొన్ని సంఘటనలపై మీడియాలో రకరకాల కథనాలు వచ్చాయని, వాటిని ఎవ్వరూ నమ్మవద్దని, పోలీసు విచారణకు సహకరిస్తానని వెల్లడించారు. నిజం గెలుస్తుందని, ఎటువంటి ఆందోళన చెందవద్దని ప్రజలకు, అభిమానులకు ఎంపీ తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## లక్షన్నర ఎకరాలకు మోక్షం!

-మొదటిపేజీ తరువాయి

అధికారలు అలసత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ అంశంపై ఆరా తీయగా 1.5 లక్షల ఎకరాలకు పైనే ఉన్నాయని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే రాష్ట్రంలో దేవాదాయ శాఖ పరిధిలోని మఠాలు, దేవాలయాల, ఇతర సంస్థలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కలిపి మొత్తంగా 27,748 ఉన్నాయి. ఈ సంస్థలకు వ్యవసాయ భూమి, గుట్టలు, కొండలు తదితరాలతో కలిపి 4.67 లక్షల ఎకరాల భూమిని కలిగి ఉన్నాయి. ఇందులో వ్యవసాయేతర భూముల విషయానికి వస్తే 9.05 లక్షల చదరపు గజాలు ఉందని నిర్ధారించారు. ఉదాహరణకు సర్వే నంబర్ 42లో 20 ఎకరాలుంటే ఇందులో 42/1లో ఆలయానికి 4 ఎకరాలే ఉందని అనుకుందాం. అంటే నాలుగు ఎకరాలు మాత్రమే నిషేధిత జాబితాలో చేర్చాలి. కానీ సబ్‌డివిజన్ పేర్కొనకుండా సర్వే నంబర్ 42ని నిషేధిత జాబితాలో అధికారులు చేర్చేశారు. దీంతో ఇతరులకు చెందిన 16 ఎకరాలు విక్రయించుకోలేని పరిస్థితి.

ఈ క్రమంలోనే 2016లో మరోసారి నిషేధిత జాబితా పరిశీలించి, తప్పులు సరిచేసేందుకు అవకాశమిచ్చారు. ఆ సమయంలో చాలాచోట్ల పొరపాట్లను సరిచేయకపోవడంతో పాటు అదనంగా మరికొన్ని భూములను చేర్చారు.

సీఎం ఆదేశాలతో కదలిక:

ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రావడంతో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రిజిస్ట్రేషన్ శాఖ ప్రధాన కార్యాలయం నుంచి నిషేధిత జాబితాలో ఉన్న దేవాలయ భూముల వివరాలు సేకరించారు. ఇందులో లక్షన్నర ఎకరాలకు పైగా ఇతరులకు సంబంధించిన భూములను చేర్చినట్లు తేలింది. దీంతో జిల్లాల్లో ఆలయాల వారీగా సర్వే నంబర్లతో సహా వాటి ఆస్తుల వివరాలు, నిషేధిత జాబితాలో ఉన్న భూములతో అధికారులు సరిపోల్చనున్నారు. ఈ అంశంపై వచ్చే వారం దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ సమీక్ష నిర్వహించనున్నారు. పరిశీలన పూర్తయ్యాక సీసీఎల్ఏ అధికారులు, సీఎస్?తో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

-మొదటిపేజీ తరువాయి

విద్యార్థులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురి కావొద్దని, మానసిక ప్రశాంతతతో పరీక్షలు రాసి, అత్యుత్తమ ఫలితాలు రాబట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో నేటి నుంచి ప్రారంభం కాబోయే పదో పరీక్షలకు 13,604 మంది బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. వారిలో బీసీ హాస్టళ్ల విద్యార్థులు 8,068 మంది, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 5,536 మంది ఉన్నారన్నారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు రాబట్టడానికి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, మెటీరియళ్లు అందజేశామన్నారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విద్యార్థి దశలో పదో తరగతి ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేరుస్తూ, ఉపాధ్యాయుల దిశానిర్దేశంలో అత్యుత్తమ మార్కుల సాధించాలన్నారు. పరీక్షలకు మానసిక ప్రశాంతతతో హాజరుకావాలని, ఎటువంటి ఆందోళనకు, మానసిక ఒత్తిడికి గురి కావొద్దని విద్యార్థులకు మంత్రి సూచించారు. టెన్త్ విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. పరీక్షా కేంద్రాలకు హాల్ టికెట్లతో ముందుగానే చేరుకోవాలన్నారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో మౌలిక సదుపాయలు, పౌష్టికాహారంతో కూడిన మెనూ అందిస్తోందన్నారు. విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. గతేడాది ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ ఏడాది కూడా ఎంజేపీ విద్యార్థులతో పాటు బీసీ హాస్టళ్ల విద్యార్థులు కూడా టెన్త్ పరీక్షల్లో వంద శాతం మేర ఉత్తీర్ణతా శాతం సాధించి, కూటమి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి ఆకాంక్షించారు. డీబీసీడబ్ల్యూవోలు, ఇతర సిబ్బంది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వెంటే ఉండాలని, పరీక్షలు అవ్వగానే వారిని తిరిగి హాస్టళ్లకు, ఎంజేపీ స్కూళ్లకు క్షేమంగా తీసుకురావాలని మంత్రి సవిత ఆదేశించారు.

## అక్రమంగా నిల్వ వుంచిన గ్యాస్ సిలిండర్లు సీజ్

**తిరుపతి :** తిరుపతి రూరల్ (మం) వేదాంతపురంలో సివిల్ సప్లై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. భారత్ గ్యాస్ గోడౌన్లో అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిం డర్లను సీజ్ చేసారు. మొత్తం 1056 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన సిలిండర్ల విలువ సుమారు రూ.19.70 లక్షలు . స్వాధీనం చేసుకున్న వాటిలో 312 డొమెస్టిక్, 744 కమర్షియల్ సిలిండర్లు వున్నాయి. అనుమతి లేకుండా ఇతర కంపెనీ సిలిండర్లను నిల్వ ఉంచినట్లు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు గోడౌన్ను జిల్లా అధికారి శేషాచల రాజు సీజ్ చేసారు. గోడౌన్ నిర్వాహకుడు గోపీనాథ్ రెడ్డిపై చర్యలకు ఆదేశించారు.

## అప్పుల బాధతో మహిళ అత్మహత్య

**తాండూర్ :** అప్పుల బాధ తట్టుకోలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం లో చోటు చేసుకుంది. తాము ఇచ్చిన లక్ష రూపాయలు వెంటనే చెల్లించాలంటూ వడ్డీ వ్యాపారులు చేసిన వేధింపులు తట్టుకోలేక, పురుగుల మందు తాగి ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే?. తాండూరు మండలం సిరిగిరి పెట్ కు చెందిన లక్ష్మి అప్పుల బాధకు ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి భర్త తెలిపిన వివరాల ప్రకారం.. తన భార్య లక్ష్మి స్థానికంగా ఉండే హనుమంత్ రెడ్డి వద్ద లక్ష రూపాయలు అప్పుగా తీసుకున్నారు. పంటలు పండకపోవడంతో గడువులోగా డబ్బు చెల్లించలేకపోయారు. దీంతో హనుమంత్ రెడ్డి దంపతులు లక్ష్మిపై ఒత్తిడి పెంచారు. సమయం ఇవ్వాలని ప్రాధేయపడినా వినకుండా, ఊరిలో అందరూ చూస్తుండగానే అసభ్య పదజాలంతో దూషించి, సూటిపోటి మాటలతో తీవ్రంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేసాడు. నిందితులు చేసిన అవమానాన్ని భరించలేక లక్ష్మి తీవ్ర మనస్తాపానికి గురై, తన వల్ల కుటుంబానికి అవమానం జరిగిందన్న బాధతో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడిందని తెలిపారు. మేము పొలం అమ్మి అయినా మీ బాకీ తీరుస్తామని చెప్పాం

## దొడియం గ్రామంలో ఆరేమాన్ల గంగా భవాని దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు

మూడు రోజుల పాటు ఘనంగా ప్రతిష్ట కార్యక్రమాలు

ధ్వజస్తంభం, శిఖర కలశం, పోతురాజు ప్రతిష్ట

భక్తులకు మూడు రోజుల పాటు భోజన వసతి

భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపు



**మార్చి 15 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం (మారుతి శంకర్)** : మైలవరం మండలం దొడియం, బూబు సానిపల్లి గ్రామ పొలిమేర సమీపంలో ఆరేమాన్ల గంగా భవాని దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు ఈ మహోత్సవాలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహ వాచనం, అంకురార్పణ వంటి కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వివిధ హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట , పోతురాజు ప్రతిష్ట కార్యక్రమాలు కూడా భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ పూజా కార్యక్రమాలను వేద పండితులు సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు.ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. గ్రామస్తులు కలిసి దేవాలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు. అలాగే మూడు రోజుల పాటు దేవాలయానికి వచ్చే భక్తులకు భోజన వసతి కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ మహోత్సవాలకు పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనపై జన చైతన్యం : డివైఎఫ్ఐ



**గోపవరం మార్చి 15 (ప్రజా జ్యోతి న్యూస్) :**డ్రగ్స్ గంజాయి నీ వ్యతిరేకిస్తూ యువతను చైతన్యపరిచే విధంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 17,18 న రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా జన చైతన్య జీపు యాత్ర నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్,ఎస్కేఆదిల్ తెలిపారు ఆదివారం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు యాత్రకరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువతను పట్టిపీడిస్తున్న మహమ్మారి డ్రగ్స్ మరియు గంజాయి వీటి బారిన పడి యువత తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అటు తల్లిదండ్రులకు, ఇటు సమాజానికి పనికి రాకుండా పోతున్నారని అన్నారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. డ్రగ్స్, గంజాయి మాఫియాను నిర్మూలించాలన్నారు. విద్యా సంస్థల వద్ద ట్రాస్క్. ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై పాఠ్యపుస్తకాలలో ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చాలన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక మత్తు పదార్థాల విముక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బద్వేల్ లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని తద్వారా క్రీడలకు ప్రోత్సహించాలని అన్నారు. ప్రధానంగా యువత చెడు మార్గాల వైపు ఉపాధి లేకనే ఎక్కువ మొగ్గు చూపే అవకాశం ఉందని కావున ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఉపాధి కల్పించాలని కోరారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు యాత్ర ద్వారా యువతను చైతన్య పరుస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ వెళ్తామన్నారు 17,న బద్వేల్ లో జీపు యాత్ర ప్రారంభమై మైదుకూరు ప్రొద్దుటూరు జమ్మలమడుగు మండలం కమలాపురం నియోజకవర్గాల మీదగా వెళ్తూ 18,వ తేదీ సాయంత్రం యాత్ర కడపలో ముగుస్తుంది అన్నారు ఈ యాత్ర లో యువత ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి,సుధాకర్ సహాయ కార్యదర్శి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీటీసీ పూల లక్ష్మక్క మృతి.

నివాళులు అర్పించిన టిడిపి రాష్ట్ర

కార్యనిర్వాహక కార్యదర్శి కరుణం రామ్మోహన్ చౌదరి..



**కంబదూరు మార్చి 15(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** కంబదూరు మండల కేంద్రానికి చెందిన టిడిపి వీరాభిమాని మాజీ ఎంపీటీసీ పూల లక్ష్మక్క, అనారోగ్యం కారణంగా ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరుణం రామ్మోహన్ చౌదరి , మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ మల్లేష్, డ్రైవర్ హనుమంత రాయుడు, తదతరులు పాల్గొన్నారు.

# చారిత్రక వారసత్వ సంపదను పరిరక్షిద్దాం







డి ఆర్ ఓ మాలోల

ఆకట్టుకున్న హెరిటేజ్ వాక్ ర్యాలీ

అంబరాన్ని తాకిన గుత్తి కోట ఉత్సవాలు

**(గుత్తి, ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి, మార్చి 15) :** సమాజంలోని ప్రతి ఒక్కరు చారిత్రక వారసత్వ సంపదను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా రెవెన్యూ అధికారి మాలోల పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా గుత్తి పట్టణ కేంద్రంలో ఎంతో వైభవంగా గుత్తి కోట ఉత్సవాలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం గుత్తి ఎమ్మెస్ క్రీడా మైదానం నుంచి గుత్తి కోట వరకు హెరిటేజ్ వాక్ ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. జిల్లా రెవెన్యూ అధికారి మాలోల జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగంగుత్తి కోట సంరక్షణ సమితి , పురావస్తు మరియు పర్యాటక శాఖలు, వాకర్స్ అసోసియేషన్ వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, మెప్మా, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులు, ఉద్యోగులు ,సిబ్బంది స్థానిక నాయకులు విద్యార్థిని విద్యార్థులు తదితరుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ వేషాధారణలతో గుత్తి కోట ప్రాముఖ్యతను వివరిస్తూ కళాకారులు ప్రజలకు అభివాదం చేశారు.గురవయ్యల నృత్య ప్రదర్శనలు, మేళా తాళాలతో గుత్తి పురవీధులు మారుమోగాయి. గుత్తి కోట ప్రవేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఓ మాలోల మాట్లాడుతూ చారిత్రక ప్రదేశాలను సందర్శించడం ద్వారా పర్యాటక అభివృద్ధి ప్రోత్సాహాలు పెంపొందించడానికి అవకాశం ఉంటుందన్నారు. అనేక దశాబ్దాల కాలంగా గుత్తి కోటకు ప్రత్యేక చరిత్ర ఉందని అందువల్ల ప్రజలు ముఖ్యంగా నేటి యువత భావితరాలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కళలు, సంస్కృతి ,చారిత్రిక కట్టడాలను పరిరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ ప్రదేశాలు దురాక్రమణలకు గురి కాకుండా సామాజిక బాధ్యతగా సంరక్షించుకోవాలన్నారు. ర్యాలీలు చారిత్రక ప్రదేశాలు సంస్కృతి మరియు సాంప్రదాయాల అవగాహన కల్పించడానికి పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించబడతాయని అలాగే స్థానిక సంస్కృతి జీవనోపాధి మరియు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవచ్చునన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే ఎంపీ ఇతర ప్రజాప్రతినిధులు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం గుత్తి కోట అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై మరింతగా సహకరించాలన్నారు. ర్యాలీలో భాగంగా డిఆర్ఓ మాలోల మన్యం వీరుడు అల్లూరి సీత రామరాజు వేషధారణ, శ్రీకృష్ణదేవరాయలు, మన్రో , అలియా రాయల్, ఆదప్ప నాయుడు, రాణి రుద్రమదేవి ప్రదర్శనలు ఎంతగానో ఆకర్షించాయి. జిల్లా పర్యటకశాఖ అధికారి విజయకుమార్ మాట్లాడుతూప్రపంచ పటంలో గుత్తి కోట ప్రాధాన్యత సంతరించుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంతకుముందు కళాకారుల ప్రదర్శనలు , గురవయ్యలు, గుర్రాల విన్యాసాలు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయ కుమార్, పురావస్తు శాఖ అధికారి స్వామి నాయక్, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, తాసిల్దార్ పుణ్యవతి, హేమలత ,గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు విజయభాస్కర్, శివఐ ఎస్ డి ఎస్ డైరెక్టర్ శ్రీదేవి, మెప్మా విశ్వ జ్యోతి, రైల్వే డీజిల్ షెడ్ ఉద్యోగులు, లీగల్ అడ్వైజర్ సభ్యురాలు డా .పద్మావతి,

# కథల పోటీలో రచయిత మామిడిశెట్టి కథ "పడి లేచిన కెరటం" కు ప్రత్యేక బహుమతి.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 15 .** హైదరాబాద్ కి చెందిన వాసా ఫౌండేషన్ మరియు సాహితీ కిరణం సంయుక్తంగా నిర్వహించిన "డా.వాసా ప్రభావతి స్మారక కథల పోటీ"లో పాలకొల్లు కు చెందిన ప్రముఖ కవి, రచయిత మామిడిశెట్టి శ్రీనివాసరావు రచించిన "పడి లేచిన కెరటం" కథకి ప్రత్యేక బహుమతి లభించింది. శనివారం గుంటూరు జిల్లా పొత్తూరులో జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డా. జాస్తి వీరాంజనేయులు, రిటైర్డ్ కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమీషనర్ డా. జెల్డి విద్యాధరరావు,చేతుల మీదుగా మామిడిశెట్టి శ్రీనివాసరావుకు ప్రత్యేక బహుమతి అందించటంతో పాటు సత్కరించారు. డా.వాసా ప్రభావతి స్మారక కథల పోటీలలో పోటీలకు వచ్చిన 218 కథల్లో రచయిత మామిడిశెట్టి కథ పడి లేచిన కెరటం చక్కని ఇతివృత్తము తో ఉంది. రాగసుధ అను యువతి యాసిడ్ దాడి కి గురవుతుంది. ఆ యువతి మృత్యువుతో పోరాడి బయటపడి, అంతులేని ఆత్మ విశ్వాసంతో అందాల పోటీలలో పాల్గొని, ఎందరో అందగత్తెలతో పోటీపడి విజేత గా నిలిచింది బాహ్య సౌందర్యం కంటే ఆత్మ సౌందర్యం గొప్పదని నిరూపించే ఇతివృత్తంతో హృద్యంగా రచించిన ఈ కథ ప్రత్యేక బహుమతి పొందటం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. రిటైర్డ్ ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ శ్రీ తూములూరి రాజేంద్రప్రసాద్, శ్రీ కారీ_క డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.వి.రాఘవరెడ్డి, శ్రీ పొత్తూరి సుబ్బారావు తదితరు లు బహుమతి ప్రధానోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా పాలకొల్లు రసధుని సాహితీ సంస్థ సహాయ కార్యదర్శి, కవి,రచయిత అయిన మామిడిశెట్టి శ్రీనివాసరావు ను రస ధుని అధ్యక్షులు కొట్టి



భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి యర్రం ్ంశెట్టి వెంకటరతసభ్యులు, కళాకారులు గుడాల హరిబాబు, వంగా నరసింహారావు, పలువురు సాహితీ వేత్తలు అభినందించారు.

## మారేడుమిల్లి మండలంలో బిజెపి మోర్చా ఓ బి సి కమిటీ సభ్యులు నియామకం





**మార్చి 15 :ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** మారేడుమిల్లి మండలంలో ఐ వి వి ప్రసాద్ జిల్లా ప్రెసిడెంట్ సూచన మేరకు బిజెపి మోర్చా ఓబీసీ మారేడుమిల్లి మండల ప్రెసిడెంట్ బి లోకేష్ విజయ్ కుమార్ వారి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులను ఏగి వీర్రాజు ని ఆహ్వానించడం అయినది. బిజెపి మోర్చ ఓబిసి కార్యకర్తలను వాళ్ల వాళ్ల పనితీరును బట్టి ఆయా శకలు బస్వా భుజంగరావు జిల్లా ఐటి ఇంచార్జ్, పెదకొంశెట్టి రాము మండల ప్రధాన కార్యదర్శి, బసవ మణికంఠ సాయి శేఖర్ వైస్ ప్రెసిడెంట్,తుమ్మిడి లక్ష్మీనారాయణ జనరల్ సెక్రెటరీ షేక్ కాజా రహమతుల్లా మండల కార్యదర్శి, గంధం వెంకన్న జెసివి సెక్రెటరీ, బసవ లక్ష్మి గణపతి మల్లేశ్వర అక్షయ లింగం జాయింట్ సెక్రెటరీ, ఏగి సాంబశివరావు మండల సెక్రెటరీ ఈ కార్యకర్తలందరికీ కూడా మోర్చా బిజెపి ఓబీసీ కార్యకర్తలకు బాధ్యతలను అప్పజెప్పడం అయినది. అలాగే మన జిల్లా ఉపాధ్యక్షులు ఏగి వీర్రాజు గారు మాట్లాడుతూ మనం ప్రతిరోజు మన మండలంలో ఉన్న ప్రతి గ్రామాన్ని కి వెళ్లి మోడీ గారు చేసే అభివృద్ధి పనులు గురించి అలాగే ఆయన ఇచ్చే సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఒక్క గడపకు తెలియజేసి ఈ పథకాలను ప్రతి కుటుంబం వినియోగించుకుంటుందో లేదో తెలుసుకోవడమే కాకుండా ప్రతి ఒక్కరూ బీజేపీ మోర్చా ఓబీసీ కుటుంబ సభ్యులుగా ఎటువంటి కష్టనష్టాలు వచ్చినా మేమున్నాం అంటూ చాటి చెప్పమని చాలా గొప్పగా మాకు వివరణ చేశారు. ప్రతి సమస్యను అధికారులు దృష్టిలోకి తీసుకొని వెళ్లి ఆ సమస్యలను పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా బీజేపీ మోర్చా ఓబిసి సభ్యులు గట్టిగా కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మోర్చ ఓ బి సి సభ్యులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం..

పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన మండల విద్యాధికారులు

మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల ఏర్పాటు

పది పరీక్షలు రాయనున్న 734 మంది విద్యార్థులు

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు




**హోళగుంద, మార్చ్ 15,ప్రజా జ్యోతి న్యూస్:-** సోమవారం మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారులు సుధారాణి, కబీర్ సాబ్ తెలిపారు. మండలంలోని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.హోళగుంద జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎ - సెంటర్లో 304 మంది విద్యార్థులు, బి - సెంటర్లో 291 మంది విద్యార్థులు, అలాగే కె.జి.బి.వి సెంటర్లో 139 మంది విద్యార్థులు మొత్తం 734 మంది విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నట్లు వారు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరీక్షలు ప్రశాంతంగా,క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాలలో విద్యార్థుల కోసం డెస్కులు, బెంచీలు తగిన ఏర్పాట్లు చేశారు. అలాగే తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక వసతులు కల్పించామని అధికారులు తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మరియు ఇన్విజిలేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు.విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తీసుకుని సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రాలలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఎంఈఓలు ఆకాంక్షించారు.

# వెయిటింగ్ రూమ్ లో నిద్రిస్తున్న వీధి కుక్కలు





## వెయిటింగ్ రూమ్ లోకి వెళ్లాలంటే భయపడుతున్న ప్రయాణికులు

**గుంతకల్లు మార్చి 15 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రైల్వే స్టేషన్లోని ప్రయాణికులు వేచి ఉండే రూములలో వీధి కుక్కలు కుర్చీలలో పడుకొని నిద్రిస్తున్న దృశ్యాలు అది గమనించిన ప్రయాణికులు కొందరు మహిళలు రూమ్ లోకి వెళ్ళలేక కుక్కలకు భయపడి బయట ఉండడం గమనించ డం అనేది ఆ రూములను నిర్వహిస్తున్నాం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గాని, నిర్వహణ సిబ్బంది గానీ నిర్లక్ష్యంగా వ్యవహరించడం కారణంగా ప్రయాణికులు ఉండాల్సినటు వంటి వెయిటింగ్ రూమ్లలో కుక్కల నివాసం చేస్తూ ఉండడం వారి యొక్క నిర్లక్ష్యానికి నిదర్శనం రైల్వే సిబ్బంది ఈ సమస్యను పరిష్కరించి ఆ నిర్వాహకు లకు వాటిని చక్కగా నిర్వహిం చాలని మన గుంతకల్లు స్టేషన్ కు ఇప్పటికే ఎయిర్పోర్ట్ లాగా చక్కటి పేరు ఉంది ఆ పేరును చెడగొట్ట రాదని సింగంశెట్టి విశ్వనాథ్ గుంతకల్లు బిజెపి సీనియర్ నాయకుడు సింగంశెట్టి విశ్వనాథ్ రైల్వే అధికారులను కోరారు.

# పదవ తరగతి పరీక్షలకు పటిష్ట పోలీస్ బందోబస్తు



**బాపట్ల మార్చి 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో నిర్వహించనున్న దవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జిల్లాలోని 82 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరగనున్న నేపథ్యంలో అన్ని కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లకు ప్రత్యేక భద్రత కల్పించడంతో పాటు ప్రశ్నాపత్రాలు మరియు సమాధాన పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఇన్విజిలేటర్లు మరియు పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది మినహా ఇతరులు అక్కడ గుమిగూడరాదని స్పష్టం చేశారు. అలాగే పరీక్షల సమయంలో అక్రమాలకు తావులేకుండా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.పరీక్షలు రాయనున్న విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే డైల్ 112 కు సమాచారం అందించాలని కోరారు. అలాగే మాస్ కాపీయింగ్ లేదా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాయనున్న విద్యార్థులందరికీ ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

# కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్



**బాపట్ల మార్చి 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు.ఉదయం 9 నుంచి 10 గంటల వరకు గతంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించనుండగా, అనంతరం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించనున్నట్లు చెప్పారు. అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.తమ ఫిర్యాదుల స్థితి తెలుసుకోవడానికి ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు కాల్ చేయవచ్చని, అలాగే మీకోసం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ ద్వారా కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# కాట్రేనికోన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నాయుడు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పిఎస్ నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కాట్రేనికోనలో ఒక ప్రైవేటు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జగడ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా రంబాల శ్రీమహావిష్ణువు, మట్టపర్తి రవీంద్రనాథ్, కోశాధికారిగా గ్రంధి సూర్యనారాయణ గుప్తా ( నానాజీ),ఉపాధ్యక్షులుగా కొంకి రవి,గోనె మడతల బ్రహ్మాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మల్లాడి మహావిష్ణువు బైరవ, మట్టపర్తి శ్రీహరి రావు, సహాయక కార్యదర్శిగా అయితా బత్తుల శ్రీనివాసరావు లు ఎన్నికయ్యారు . కాట్రేనికోన మండలంలో మొట్టమొదటిసారిగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కు సంబంధించి స్థల సేకరణ, భవన నిర్మాణాల కోసం ప్రజా ప్రతినిధులు అధికారులు, సభ్యుల సహకారంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాశి చక్రి, బడుగు శ్రీనివాసరావు, కే సురేష్ కుమార్, ఎన్ రాంబాబు,నేలపాటి నాని బాబు,అయితే బత్తుల పండు బాబు,దార్ల రవి,తాడి శ్రీనివాస్, కముజు సుందరయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చింతూరు హెల్పింగ్ హ్యాండ్స్ బాసట

### అగ్నిప్రమాద బాధితులకు మానవత్వంతో సాయం

### వెంకన్నగూడెం అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



**కూనవరం మార్చి 15( ప్రజా జ్యోతి ) :** కూనవరం: మండలంలోని వెంకన్నగూడెంలో శుక్రవారం చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాదంలో ఓ కుటుంబం తమ సర్వస్వాన్ని కోల్పోయింది. విషయం తెలుసుకున్న చింతూరు హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తక్షణమే స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ వారికి అవసరమైన వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు మరియు కూరగాయలను అందజేశారు. కష్టకాలంలో తమను ఆదుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు రాజు,రియాజ్,నరసింహ తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవి లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**“ కూనవరం మార్చి 15 ( ప్రజా జ్యోతి )” :** పోలవరం జిల్లా కూనవరం మండలం కోతులగుట్ట కేజీబీవి పాఠశాల మరియు కళాశాల నందు 6 వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయింది. అని పాఠశాల ప్రిన్సిపాల్ సున్నం స్వరాజ్యం శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి లో 40సీట్లకు అలాగే ఇంటర్ మొదటి సంవత్సరానికి గాను 40 సీట్లకు విద్యార్దుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. మిగిలిన తరగుతులకు మిగిలిన సిట్లు కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ దరఖాస్తులను మార్చి 12 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు స్వీకరిస్తామని అన్నారు. కనుక ఆసక్తి గల విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# హర్షతేజ స్కూల్ యానివర్సిడే కార్యక్రమంలో పాల్గొన్న కంబాల



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 15::** తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం రంపయర్రం పాలెం గ్రామంలో శనివారం రాత్రి జరిగిన హర్షతేజ స్కూల్ యానివర్సిడే కార్యక్రమంలో

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

తొలిత ఆయనకు స్కూల్ యాజమాన్యం, సిబ్బంది ఘన స్వాగతం పలికి, శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి, మెమొంటో అందజేశారు.

విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు వేసదారాలను తిలకించారు.

ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, స్కూల్ యాజమాన్యం, సిబ్బంది యువత తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఒంటిపూట బడులు



**హోళగుంద,మార్చి 15, స్ఫూర్తి పత్రిక:-** వేసవిలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో మార్చి 16వ తేదీ నుండి ఒంటిపూట బడులు నిర్వహించబడతాయని మండల విద్యాధికారులు సుధారాణి, కబీర్ సాబ్ తెలిపారు.ప్రాథమిక పాఠశాలలు ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడతాయని అన్నారు. 10 పరీక్షలు జరిగే పాఠశాలలకు మాత్రం ఉన్నత పాఠశాలలు మధ్యాహ్నం 1:00 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు నిర్వహించబడతాయని అన్నారు.పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.అలాగే ఏప్రిల్ 24 నుండి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండనున్నట్లు, జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయని తెలిపారు.

# వయోజనుల్లో అక్షర వెలుగులు నింపేందుకు ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం



**గుంతకల్లు మార్చి 15 (ప్రజా జ్యోతి):** నిరక్షరాస్యుల వయోజనుల్లో అక్షర వెలుగులు నింపేందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి న ఉల్లాస్ అక్షరా ఆంధ్ర వయోజన విద్య కార్యక్రమాన్ని ఆదివారం అంబేద్కర్ ప్రైమరీ స్కూల్ నందు సంధ్యా సమాఖ్య సరు సమైక్యల సభ్యుల వయోజనుల కు పరీక్షల నిర్వహించడం జరిగింది. టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రానికి మెప్మా సి ఓ లు నంబూరి సురేఖ మరియు వైజయంతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ వయోజనులైన మీరు విద్య నేర్చుకోవడం వలన మీ సంఘంలో జరుగుతున్న లావాదేవీలు సొంతంగా చూసు కోవచ్చును మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీ శక్తి పథకం వల్ల రాష్ట్రంలో అనేక గ్రామాలకు వెళ్తున్నప్పుడు సొంతంగా బస్సుల పేర్లు చదువుకొని సుఖంగా వెళ్లవ చ్చును అలాగే ఇంటిలోన చిన్న పిల్లలకు కూడా చదువు నేర్పే అవకాశం ఉంటుందని ప్రయో జనాలకు తెలియజేస్తూ తనిఖీ చేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో నాలుగో వార్డ్ సచివా లయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ నరేంద్ర మరియు సంధ్యా సమైక్య ఆర్పి జింకల సరస్వతి, సరూ సమైక్య ఆర్పి జింకల మంజువాని, బాపూజీ సమైక్య ఆర్ పి లక్ష్మి గీతమ్మ, ఇన్విజిలేటర్ గా పాల్గొనడం జరిగింది.

## దేవరగట్టులో ప్రత్యేక పూజలు





**హోళగుంద,మార్చి 15, ప్రజా జ్యోతి న్యూస్** -మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు గిరి స్వామి,మనోహర్ స్వాములు మాళ మల్లేశ్వర స్వామివారికి అభిషేకం,బిల్వ అర్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమ అర్చన, ఆకు పూజలు నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## సకాలంలో పన్నులు చెల్లించండి. పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్





**హోళగుంద, మార్చ్ 15, ప్రజా జ్యోతి న్యూస్** -మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు తమ ఇల్లు,కొళాయి,దుకాణాలు తదితర పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని మేజర్ పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన స్వర్ణ పంచాయితీ పోర్టల్ పై ఆదివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిల్ కలెక్టర్లు ఇంటింటికి వెళ్లి పన్నులు వసూలు చేసే వారిని, ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్లైన్ నందు ప్రజలు పన్నులు చెల్లించాలని తెలిపారు. స్మార్ట్ ఫోన్ లేనివారు పంచాయతీ కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించి తమ పన్నులు చెల్లించి, స్వర్ణ పంచాయతీ పోర్టల్ ఆన్లైన్ రసీదును పొందాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ వివిధ పన్నులను సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై రూరల్ ఎస్.ఐ బాలముని మెరుపు దాడి..8 మంది అరెస్ట్

2,21 300 నగదు స్వాధీనం

**గుంతకల్లు మార్చి 15 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు రూరల్ సిఐ సూచనలతో ఆదివారం గుంతకల్లు మండలంలోని నెలగొండ గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న స్థావరంపై గుంతకల్లు రూరల్ ఎస్.ఐ బాలముని తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మంది పేకాటరాయలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి పేక ముక్కులను, 2,21300 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బాలముని తెలిపారు..ఈ సందర్భంగా ఎస్ఐ బాలముని మాట్లాడుతూ పేకాట,జూదం వంటి అవాంఛనీయ కార్యకలా పాలు సమాజానికి హానికర మని అన్నారు. ఇలాంటి చర్యల్లో పాల్గొనే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపా లకు దూరంగా ఉండాలని, ఎవరైనా ఈ విధమైన చట్ట విరుద్ధ కార్యకలాపాలు గమ నిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముదునూరిని కలిసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు

-- తన సోదరి వివాహానికి రావాలని మనోజ్ రెడ్డి ఆహ్వానం



**కాకినాడ జిల్లా మార్చి 15( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** వైసీపీ నరసాపురం పార్లమెంట్ పరిశీలీకులు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు, ఆయన సతీమణి,మాజీ జడ్పీటీసీ ముదునూరి లోవలక్ష్మిని ధర్మవరంలో ఆయన నివాసంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమారుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,వారి సతీమణి సుమేఘ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఏప్రిల్ 2 వ తేదీన హైదరాబాద్ జూబ్లీహిల్స్ జే ఆర్ సి కన్వెన్షన్లో జరగబోయే తన సోదరి "సనాతని" వివాహానికి రావాలని వారు ఆహ్వానించారు.కుటుంబ సభ్యులతో తప్పకుండా వివాహానికి హాజరవ్వాలని ముదునూరి మురళీ కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.

# నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు.

722 మంది విద్యార్థులు హాజరు.

నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు.

మండల విద్యాశాఖ ఉన్నతాధికారి కే మధుసూదన.



**ముత్తుకూరు, మార్చి 14 ( ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తుంది. ఆదివారం మండల విద్యాశాఖ ఉన్నతాధికారి కే మధుసూదన వివరాలు వెల్లడించారు. ఆరు ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలకు సంబంధించి 293 మంది విద్యార్థులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నుంచి 79 మంది బాలికలు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఐదు ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 350 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని మండల విద్యాశాఖ ఉన్నతాధికారి పేర్కొన్నారు . ప్రభుత్వ, ప్రైవేట్ హై స్కూల్స్ కలిపి 722మంది విద్యార్థిని, విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరు కావలసిఉంటుందన్నారు. రత్నం హై స్కూల్ ( పిడతా పోలూరు) ముత్తుకూరు మండల కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఈదురు ఈశ్వరమ్మ జడ్పీ ఉన్నత పాఠశాల, వి బి ఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ , శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఉన్నాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించబడి ఉన్నట్లు మండల విద్యాశాఖ ఉన్నతాధికారి పేర్కొన్నారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ శాఖ పర్యవేక్షణలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు.

## పండిత్ దీన్ ధయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026

దేశ భవిష్యత్తు అభివృద్ధి దిశగా కేంద్రంలోని ప్రధాని మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి: బిజెపి జాతీయ నాయకులు అంకాల రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాపరెడ్డి



**గుంతకల్లు మార్చి 15 (ప్రజా జ్యోతి):** పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 అనేది భారతీయ జనతా పార్టీ (బిజెపి) కార్యకర్తలకు, నాయకులకు శిక్షణనిచ్చే ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమం. పార్టీ సంస్థాగత బలోపేతం, సిద్ధాం తాలు, మరియు సేవా భావా న్ని పెంపొందించడం లక్ష్యంగా మార్చి-ఏప్రిల్ 2026లో దేశ వ్యాప్తంగా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ని మండల స్థాయి ల్లో ఈ వర్క్‌షాపులు నిర్వహి స్తున్నారు. అందులో భాగంగా ఆదివారం గుంతకల్లు పట్టణం లోని కొనకొండ్ల రోడ్డు నందు గల శ్రీ వివేకానంద ఎంబీఏ కాలేజ్ నందు బిజెపి పార్టీ గుంతకల్లు న్యూ టౌన్ పట్టణ అధ్యక్షుడు వాసం రవిబాబు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాళ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా భారతీయ జాతీయ కౌన్సిలర్ మెంబర్ అంకాల రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసము ద్రం శ్రీదేవి, మాజీ జాతీయ కౌన్సిలర్ నెంబర్ హరిహర నాథ, నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ శేఖన్న, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయ కులు రంగన్న, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జి విక్రమ్, యు మోర్చా జిల్లా కార్యదర్శి అఖిల్ నాయుడు, యశ్వంత్ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సింగంశెట్టి విశ్వనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంతోష్, పట్టణ ఉపాధ్యక్షులు చంద్రశే ఖర్,జిల్లా కార్యదర్శి లు కవితా శర్మ, నారాయణరెడ్డి, మాజీ దళిత మోర్చా నాయకులు రామాంజ నేయులు, మహిళా నాయకు రాలు పద్మ, బిజెపి సీనియర్ నాయకులు కొండయ్య, మరియు తెలుగు రిటైర్డ్ పండితులు గోవిందప్ప, మండల కార్యకర్తలు బూతు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణ, సేవా భావం ప్రతి కార్యకర్తలో ఉండాలి. "సబ్ కా సాథ్ -- సబ్ కా వికాస్" అనే దృష్టితో దేశ అభివృద్ధి దిశగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోంది. దేశ భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేస్తున్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకున్న కీలక నిర్ణయాలు, వాటి వల్ల దేశానికి కలిగిన ప్రయోజనా లను కార్యకర్తలు ప్రజ లకు వివరించాలి. దేశ సరిహద్దుల భద్రత, జాతీయ భద్రత, దేశ భవిష్యత్తు అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకు ఒటున్న చర్యలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసి, దేశ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలి తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు!

కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపియస్.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు.

పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది గానీ, వ్యక్తులు గానీ ఉండరాదు.



**మార్చి 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ప్రతీ రోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపియస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిబ్బంది తో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి హాజరు కావాలని, కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది పదవ తరగతి పరీక్షల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు, పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది లేదా వ్యక్తులు గానీ ఉండరాదని తెలిపారు.మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు విద్యార్థులు ఎవరైనా పాల్పడినా, లేదా వారికి ఎవరైనా సహకరించినా, వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగినా వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలియచేశారు.

## చాగలమర్రిలో ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2026పై అవగాహన

- నంద్యాల జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారి వెంకటరాముడు

ది జనరల్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైసాని మురళీకృష్ణ.





**చాగలమర్రి , మార్చి 15( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఆహార పదార్థాల కల్తీని ఉపేక్షించమని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటరాముడు పేర్కొన్నారు.ఆదివారం నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో హోటల్స్ , రెస్టారెంట్లు , బేకరీలు , స్వీట్ షాప్స్ యాజమానులకు ఆహార భద్రతపై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకటరాముడు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వెంకటరాముడు మాట్లాడుతూ వ్యాపారులు ఆహారపదార్థాల తయారీ , నిల్వ , అమ్మకాలలో పరిశుభ్రత పాటించాల న్నారు.ఆహారంలో కల్తీకి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.టెస్టింగ్ సాల్ట్ , కలర్స్ , నిల్వ ఉంచిన మాంసం , కుళ్ళిన వస్తువులు , కల్తీ నూనెలు , కాలం చెల్లిన వస్తువులను వినియోగించరాదు.ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల ది జనరల్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైసాని మురళీకృష్ణ , మోచర్ల నరసింహ , వ్యాపార యాజమానులు , తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కోటవీధిలో పెద్దమ్మ, చిన్నమ్మ తల్లి దేవర (ముద్ద) మహోత్సవం





**మార్చి 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పట్టణంలోని కోటవీధి లో ఆదివారం భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ, చిన్నమ్మ తల్లి దేవర (ముద్ద) మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుండే కోటవీధి, పరిసర ప్రాంతాల ప్రజలు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకొని, భోనం, జంతు బలులు, కాయ కర్పూరం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు రాజకీయ, ఇతర వర్గాల ప్రముఖులు కూడా అమ్మవార్లను దర్శించుకొన్నారు. కాగా వేసవి కావడంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవర మహోత్సవ కమిటీ సభ్యులు అమ్మవార్లను ఏర్పాటు చేసిన చోట చలువపందిళ్ళు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు ఏర్పాటు చేశారు. కాగా కోటవీధికి చెందిన ప్రజల ఇళ్లకు బంధుమిత్రుల రాకతో ఆనందోత్సా హాలతో సందడి వాతావరణం నెలకొన్నది.

# కంపమలలో బొడ్రాయిని ప్రతిష్టించాలని కంపమల గ్రామ పెద్దలను కోరుకుంటున్న గ్రామ ప్రజలు.

**బనగానపల్లె ( కోవెలకుంట్ల)ప్రజా జ్యోతి మార్చి = 15** కోవెలకుంట్ల మండలపరదిలోని కంపమల్ల గ్రామంలో బొడ్రాయిని ప్రతిష్టంచాలని గ్రామ ప్రజలు కంపమల్ల గ్రామ పెద్దలను కోరుతున్నారు గ్రామంలోని వృద్దులు చెప్పిన సత్యాలు మనతెలుగు సాంప్రదాయ ప్రకారం గ్రామంలో బొడ్రాయి లేకపోతే ఆగ్రామానికి రక్షణ ఉండదని మరియు అనేక అరిష్టాలు జరుగుతాయని వృద్దుల నమ్మకం బొడ్రాయి లేకపోతే ప్రధాన ఇబ్బందులు గ్రామంలోనికి దుష్టశక్తులు గాలి ధూళి ప్రవేశించకుండా బొడ్రాయి ఒక రక్షణ కవచంలా అడ్డుపడుతుందని పెద్దల నమ్మకం బొడ్రాయి లేకపోతే గ్రామంపై ప్రతికూల శక్తుల ప్రభావం ఉంటుందని బావిస్తారు పూర్వకాలంలో గ్రామంలోనికి కలరా.మశూచి.దూము వంటి వ్యాదులు రాకుండ ఉండటానికి బొడ్రాయికి పూజలు. చేసేవారుఅప్పుడు కలరా. మశూచి దూము వచ్చేవి ఇప్పుడు గుడ్డె పోటు .క్యన్ స్సర్ కాళ్లు చేతులు పడిపోవడం వంట్టివి వస్తాఉన్నాయి బొడ్రాయి లేని గ్రామంలో గ్రామస్థులు తరచు అనారోగ్య పాలవడం ఐక్యమత్యం లేకపోవడం ఎప్పుడు కలహాలు మనఘలలో ప్రశాంతత లేకపోవడం ఎప్పుడు గొడవలు కక్షలు పంటలు పండకపోవడం ఏశుభకార్యాలకు ఆటంకం కలగడం పాడి పశువులకు రోగాలు రావడం తదితర నష్టాలు సంబవిస్తాయని వృద్దులు పెద్దలు తెలిపిన విశయాలు కాబట్టి మన గ్రామం సంతోషంగా కళకళ



లాడుతు ఉండాలంటే గ్రామానికి బొడ్రాయిని ప్రతిష్టంచాలని గ్రామ ప్రజలు కోరు కుంటు ఉన్నారు. బొడ్రాయి గ్రామంలో ఉంటే కలిగే అనేక శుబాలు కలుగుతాయని గ్రామస్తుల బలమైన నమ్మకం గ్రామదేవతలు అందరు ఒక్కెంతు అయితె గ్రామ బొడ్రాయి ఒక్కటి ఒక్కెతు దేవతలకు ప్రతీకగా గ్రామ రక్షణ కవచంగాబావిస్తారు గ్రామంలో బొడ్రాయి ఉండటంవలన కలిగే ప్రదాన శుబాలు గ్రామరక్షణ దుష్టశక్తులు .గాలి ధూళి మచూచి దూము వంటివి ఇతర ప్రతికుల శక్తులు గ్రామంలోనికి ప్రవేశించకుండా బొడ్రాయి అడ్డుకుంటుదని పెద్దల నమ్మకం ప్రకృతి వైపరీత్యాల నివారణ అతివృష్టి ఎక్కువ వర్షాలు అనావృష్టి కరువు పకృతి విపత్తుల నుండి గ్రామాన్ని కాపాడుతుందని విశ్వసిస్తారు గ్రామంలోనికి కలరా.ప్లేగు మశూచి వంటి అంటు వ్యాదులు గ్రామస్తులకు పశువులకు సోకకుండా బొడ్రాయి కాపాడుతుంధే నమ్మకం మరియు గ్రామంలో పంటలు బాగ పండటం పశుసంపధ పెరగడం గ్రామస్తుల మధ్య ఐక్యమతం పెంపోందించడానికి బొడ్రాయి పండుగలు తోడ్పడతాయి గ్రామనాబీ స్తానం బొడ్డు అంటే కేంద్రం రాయి అంటే గ్రామానికి ఇది కేంద్రం బిందు వంటిది ఇది గ్రామ శక్తికి ములస్థానంగా పరిగణించ బదుతుంది బొడ్రాయి పండుగ సమయంలో గ్రామస్తులందరు కలసి చేసేహెుమాలు పూజలు మరియు సాముహిక బోజనాలు గ్రామ వాతావరణాని భక్తి మయంగా మారుస్తాయి

# బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సుడిగాలి పర్యటన





**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి = 15 :** బనగానపల్లె వ్యాప్తంగా నేడు విస్తృతంగా పర్యటించిన ఆర్ ఒ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలి
బనగానపల్లెలో జుర్రేరు వాగు సైడ్ వాల్ అభివృద్ధి పనులు ఒ జుర్రేరు వాగుపై నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి..
ఈ సందర్భంగా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం
బనగానపల్లెలోని కూరగాయల మార్కెట్ లో చేపలు, మాంసం షాపుల కోసం నూతనంగా నిర్మిస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి..
బనగానపల్లె పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరుల కోసం నూతనంగా నిర్మిస్తున్న షాది ఖానా నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి ..
దాదాపు ఇప్పటికే 90% పైగా పూర్తయిన షాది ఖానా నిర్మాణ పనులు
మిగిలిన పనులు సకాలంలో పూర్తి చేసి, ఏప్రిల్ నెలాఖరు నాటికి ముస్లిం సోదరులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశం,

# వయోజనులకు అక్షరాంధ్ర ఫైనల్ పరీక్షలు నిర్వహించిన అధికారులు



**తాళ్లపూడి ,మార్చ్ 15, ప్రజాజ్యోతి న్యూస్ :** నిరక్షరాస్యులను అక్షరాస్యులగా చేసేందుకు ప్రభుత్వం అక్షరాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా ఆదివారం తాళ్లపూడి మండల పరిధిలో ఉన్న గ్రామాలలో మొత్తం 63 కేంద్రాలను ఏర్పాటు చేసి ఫైనల్ పరీక్షలు నిర్వహించారు.పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణపై ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి పరీక్షలు జరిగే తీరును పరిశీలించారు . పరీక్షల నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి వయోజనులు పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు కావాలని సూచించారు.ఈ పరీక్షలకు మండలం మొత్తం మీద 3600 మంది నమోదు చేసుకోగా 3530 పరీక్షలకు హాజరయ్యారు. 70 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు నెహ్రూజీ, బాలామణి, ఏపీవో రమాదేవి ఏపిఎం మంగాయమ్మ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వం వయోజన విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తుందన్నారు.

## వయోజనుల్లో అక్షర విలువ. వెలుగులు నింపెందుకు ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం. క్రిష్టిపాడు






**దొర్నిపాడు. ప్రజాజ్యోతి. మార్చి 15.( టి. అఖిల్ రిపోర్టర్ ) :** దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు గ్రామంలో నిరక్ష్యాసులైన వయోజనుల్లో అక్షర విలువ. వెలుగులు నింపెందుకు ఆదివారం నాడు ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రతి ఒక్కరు అక్షరం విలువ తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రప్రభుత్వశీ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నిరక్ష్యాసులైన వయోజనులకు క్రిష్టిపాడు ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ఫిల్డ్ అసిస్టెంట్ మహమ్మద్ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు అక్షరం విలువ తెలుసుకోవడం వల్ల. ఎక్కడికైనా వెళ్ళినపుడు కాని. మీకు మీరు మోసపోకుండా కాని. ఎక్కడ అవినీతి జరిగిన తెలుసుకోవడానికి కాని. మరియు ఏదైనా సమాచారం తెలుసుకోడానికి కాని మీకు చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. డిజిటల్ అసిస్టెంట్. సౌజన్య. అంగన్వాడీ కార్యకర్త మార్తమ్మ పాల్గొన్నారు

# ఇంటింటికి సిపిఐ కార్యక్రమం



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి = 15 :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుల భాగంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమం బనగానపల్లె పట్టణం ఈద్గా నగర దిగుభాగంలో ఈరోజు ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది . ఏ ఇంటికి వెళ్లిన గ్యాస్ మంటలే ప్రజలు లబోదిబోమంటున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుడి పై భారం పడుతున్న గ్యాస్ సంక్షోభం పై ప్రభుత్వాలు ఆలోచించాలని ప్రజలు ఇబ్బంది పడుతుంటే చూడలేమని ఎర్రజెండా పట్టుకొని ఉద్యమాలకు సిద్ధమవుతామని ప్రజలకు భరోసానిస్తూ ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి మండల సమితి సభ్యులు స్వరూప మహేష్ సుబ్బయ్య రాజమ్మ రామలచ్చుమ్మ పగిడాల సురేఖ పైడాల నవీన్ కార్టూన్ వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# వైద్య రంగంలో శ్రీ గోకుల్ హాస్పిటల్ ఉన్నత స్థాయిలో ఉండాలి.





**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్. కొట్టి రామం. మార్చి 15.** పాలకొల్లు పరిసర ప్రాంతాల వారికి మెరుగుయిన వైద్య సేవలు అందిస్తూ వైద్య రంగంలో శ్రీ గోకుల్ హాస్పిటల్ ఇంకా ఉన్నత స్థాయిలో ఉండాలని మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు అన్నారు. పాలకొల్లు లో ఆదివారం ప్రారంభించిన శ్రీ గోకుల్ హాస్పిటల్ (జనరల్, లేజర్, లాప్రోస్కోపిక్ సర్జరీ) ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మేకా శేషుబాబు వైద్యులు లంకలపల్లి గోకుల్ కుమార్ ను అభినందించారు.జడ్పీటీసీ నడపన గోవింద రాజుల నాయుడు ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కారుమూరి నర్సింహారావు ,కాగిత సూర్యనారాయణ కెల్లా సింహాచలం, కావలి శ్రీను జోగి వెంటేశ్వర రావు దాసిరెడ్డి శ్రీనివాస్ గారు,కేబుల్ శ్రీను గారు,ఉనికెల శ్రీనివాస్ వైఎస్ఆర్సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్య దర్శి, కర్రా జయ సరిత. టౌన్ మహిళా ప్రెసిడెంట్ పేచ్చేట్టి లక్ష్మీ విమల, మాజీ ఎంపీటీసీ కుడిపూడి నాగ లక్ష్మీ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కుసుమ ఝాన్సి హేమలత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగం పై మున్సిపల్ కమిషనర్ తనిఖీలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 15 (ప్రజా జ్యోతి):** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో ఆదివారం మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు అనే వ్యాపారి ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పర్యావరణానికి హాని కలిగించని బయోడిగ్రేడబుల్ వస్తువులను మాత్రమే విక్రయిస్తున్నట్లు గమనించారు.పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరిస్తున్నందుకు మున్సిపల్ కమీషనర్ ఆ వ్యాపారిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఇతర వ్యాపారస్తులు కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కమీషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇంచార్జి రమణయ్య, శానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల కరాటి పోటీలలో బద్వేల్ విద్యార్థుల ప్రతిభ




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 15 (ప్రజా జ్యోతి)** అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం నందు జరిగినటువంటి అంతర్ జిల్లాల కరాటే టోర్నమెంట్ లో బద్వేలుకు చెందినటువంటి ఐదు మంది విద్యార్థులు ప్రతిభ కనబరి పథకాలు సాధించారని కరాటే మాస్టర్ యన్.దయాకర్ తెలిపారు. వీరిలో బాలుర విభాగంలో కుమిటే (ఫైటింగ్) విభాగంలో 12 సంవత్సరాల కేటగిరీలో జి.రిషికేశి రెడ్డి బంగారు పతకం ,11 సంవత్సరాల విభాగంలో డి.దైవిక్ జనార్ధన్ వెండి పథకాన్ని అలాగే బాలికల విభాగంలో 12 సంవత్సరాల విభాగంలో సి.తెహసిబ , 13 సంవత్సరాల కటా విభాగంలో కె.శివ స్ఫూర్తిక, 11 సంవత్సరాల విభాగంలో కె.నచిత వెండి పథకాలు సాధించారని దయాకర్ తెలిపారు. పథకాలు సాధించిన వారిని మాస్టర్ దయాకర్ అభినందించారు.పథకాలు సాధించడం పట్ల వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్రస్థాయిలో కడప జిల్లాకు మొదటి ర్యాంక్!

**మార్చి 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** జాతీయ లోక్ అదాలత్ నందు 1,03,591 కేసులు పరిష్కారం, రూ.24 కోట్ల 01 లక్ష 72 వేల 158 రూపాయలు మొత్తము కక్షిదారులకు చెల్లించడం జరిగినది. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మార్చి 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది. జిల్లా వ్యాప్తంగా 23 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా 1,03,343 క్రిమినల్ కేసులు, 248 సివిల్ కేసులు మరియు 53 ఫ్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారము కాబడినవి, రూ.24 కోట్ల 01 లక్ష 72 వేల 158 రూపాయలు మొత్తము కక్షిదారులకు చెల్లించబడినదని, కడప నందు 11,720 కేసులు, పొద్దుటూరు మరియు మైదుకూరు నందు 15,303 కేసులు, రాజంపేట నందు 7,116 కేసులు, రాయచోటి నందు 9,635 కేసులు, బద్వేల్ నందు 8,105



కేసులు, జమ్మలమడుగు నందు 9,700 కేసులు, సిద్ధవటం నందు 5,070 కేసులు, రైల్వేకోడూరు నందు 6,117 కేసులు, పులివెందుల నందు 8,394 కేసులు, నందలూరు నందు 6,055 కేసులు, లక్కిరెడ్డిపల్లి నందు 10,093 కేసులు, కమలాపురం నందు 6,283 కేసులు జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడినవి. జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి తోడ్పడిన న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ ప్రతినిధులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ వారికి, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు, పత్రిక విలేకరులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కు లకు, అగ్రికల్చరల్ అధికారులకు మరియు మిగతా శాఖల అధికారులు అందరికీ డాక్టర్ సి యామిని, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దివ్యాంగుల సమావేశాన్ని 18 కి వాయిదా

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 15 :** బనగానపల్లెలోని ఎంపీడీవో కార్యాలయం నందు 17న జరగవలసిన దివ్యాంగుల సమావేశాన్ని 18కి వాయిదా వేసినట్లు నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అందరం దేవరాజు ఒక ప్రకటనలో దివ్యాంగులకు తెలియజేశారు కావున బనగానపల్లె మండలం లోని దివ్యాంగులందరూ 18న అనగా బుధవారం జరిగే దివ్యాంగుల సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన దివ్యాంగులకు పిలుపునిచ్చారు ఈ సమావేశానికి మండల అధికారులు కూడా హాజరవుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు

## బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ 92వ జయంతి సందర్భంగా నివాళు లర్పించిన బీఎస్పీ నాయనాయకులు



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్:** మార్చు 15: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతి ని హిందూపురంలోని ఆబాద్ పేట లోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం అయినది ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బిఎస్పీ హిందూపూర్ నియోజకవర్గ అధ్యక్షులు చౌళూరు కె రామాంజనప్ప మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం ఉద్దేశించి బిఎస్పీనాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో 85%శాతానికి పైగా ఉన్న బహుజనులు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని అన్నారు ఓట్లు మావే సీట్లు మావే నినాదంతో ఉత్తరప్రదేశ్లో రాజ్యాధికారాన్ని సాధించిన బహుజన యోధుడు మాన్యశ్రీ కాన్షీరామ్ ఆయన సేవలను కొనియాడారు పేద కుటుంబంలో జన్మించిన కాన్షీరామ్ బహుజనులకు బహుజన సమాజ్ పార్టీ అనే ఒక రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి కాంగ్రెస్, బిజెపి లాంటి పార్టీలకు మేమెంతో మా వాటా అంతా అని సవాల్ విసిరిన రాజకీయ మేధావి కాన్షీరామ్ ని ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరడమైనది. బెహన్ కుమారి మాయావతి గారి నాయకత్వంలో బహుజన్ సమాజ్ పార్టీని రానున్న రాజుల్లో ప్రజల్లో మంచి అవగాహన కల్పించే విధంగా కార్యకర్తలు పనిచేయా లని కోరడమైనది ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి ఈశ్వరయ్య, మౌలాలి కృష్ణప్ప చిరంజీవి నవీన్ కుమార్ నరసింహులు సీ వెంకటేష్,పెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## గంగవరం గ్రామంలో వ్యక్తి అదృశ్యం



**శిరివెళ్ళ మార్చి 15 ప్రజా జ్యోతి న్యూస్ :** శిరివెళ్ళ మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన ఆనకాల లక్ష్మీనరసయ్య ( 34) అను వ్యక్తి సుమారు 70 రోజుల క్రితం తప్పిపోయాడని ఆచూకీ తెలిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. డిసెంబర్ నెల 31వ తేదీ 2025 న బయటికి వెళ్లిన లక్ష్మీ నరసయ్య తిరిగి రాలేదని తెలియజేశారు లక్ష్మీ నరసయ్య ఆచూకీ కోసం మార్చి 11న జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగె ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీ ఇచ్చినట్లు భార్య రమణమ్మ, తల్లిదండ్రులు పాములేటి నాగలింగమ్మ పేర్కొన్నారు. సుమారు 70 రోజులుగా ఆచూకీ తెలియకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు పలు అనుమానాలు రేకెత్తుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## రేపటి నుంచి పదవతరగతి పరీక్షలు. ఎం.ఈ.ఓ మనోహర్ రెడ్డి.

**దొర్నిపాడు. ప్రజాజ్యోతి మార్చి 15. ( టి అఖిల్ రిపోర్టర్ ) :** రేపటి నుంచి పదవతరగతి పరీక్షలు జరుగుతున్నట్లు ఎం.ఈ.ఓ మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఉదయం 8:45 నిమిషాలకే పరీక్ష కేంద్రం వద్ద ఉండాలని అయన సూచించారు. అలాగే పదవతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లకు రంగం సిద్ధం చేశామని. ప్రశాంతంగా జరుగుతాయని అలాగే. 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పది పరీక్షల కారణంగా జెడ్ పి స్కూల్ లో. మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 వరకు స్కూల్ జరుగుతుందని. యధావిధిగా తరగతులు జరుగుతాయని తెలిపారు.

## ఆత్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి




**గుంతకల్లు మార్చి 15 (ప్రజా జ్యోతి):** ఆత్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని గుంతకల్లు వన్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్ అన్నారు. పట్టణంలో 7వ ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు బళ్లారి రోడ్డు నందుగల వివేకానంద పార్క్ నందు ఆదివారం ఉదయం నుండి సాయంకాలం వరకు వెయ్యి మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది.ఏ ఎస్ గోజు రియు కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కరాటే టోర్నమెంట్లో రాయలసీమ చెందిన విద్యార్థు లు విద్యార్థినిలు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు విజేతలకు జ్ఞాపికలు మరియు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న ప్రముఖ అత్యవసర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా.జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్, గుంతకల్లు వన్ టౌన్ ఎస్సై కళ్యాణ్ మాట్లాడుతూ ముఖ్యంగా అమ్మాయిలు ఆపదలో ఉన్నప్పుడు తనకు తాము ఆత్మరక్షణ కల్పించుకు నేందుకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని కరాటే నేర్చుకున్న వారు ఎప్పుడు క్రమశిక్షణతో సమాజంలో మెలుగుతారని వారిలో ఆత్మస్థైర్యం శారీరక మానసిక దృఢత్వాన్ని ఎక్కువ కలిగి ఉంటారని పేర్కొన్నారు నేటి సమాజంలో ప్రతి అమ్మాయికి కరాటే ఎంతగానో అవసరమని పేర్కొనడం జరిగింది. అనంత రం కరాటే ఎగ్జామ్ లో విశేష ప్రతిభను కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేయ డం జరిగింది. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు, కరాటే అకాడమీ అల్ ఇండియా చీఫ్ టెక్నికల్ డైరెక్టర్ ఎం. అల్తాఫ్ పాషా, ఇన్స్ట్రక్టర్ ఎస్. ఫైరోజ్, గుంతకల్లు అకాడమీ ఇంచార్జ్ దినేష్ , గుంతకల్ రైల్వే స్పోర్ట్స్ అకాడమీ ఏ ఆర్గనైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తరచూ ప్రమాదాలు... అయినా స్పందించని అధికారులు!

### కొప్పోలి బస్టాండ్ వద్ద మరో ప్రాణం బలి!

**మార్చి 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం తాలూకా వల్లూరు మండలం కొప్పోలి గ్రామానికి చెందిన పెద్దంగాండ్ల బాలాజీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.తెలిసిన వివరాల ప్రకారం కడప--తాడిపత్రి జాతీయ రహదారిపై కొప్పోలి బస్టాండ్ సమీపంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద బాలాజీ తన ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతున్న సమయంలో కడప వైపు నుంచి వేగంగా వస్తున్న టయోటా ఫార్చ్యూనర్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలాజీ తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు సమాచారం.అయితే ఇదే ప్రదేశంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం ఎందుకు? ఇంకా ఎంత మంది ప్రాణాలు పోయిన తర్వాత అధికారులు మేల్కొంటారు? అని స్థానిక గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ ప్రమాద ప్రాంతంలో వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, భద్రతా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నివాళులర్పిస్తున్న టిడిపి యువ నాయకుడు భూమా జగత్



**ఆళ్లగడ్డ మార్చి 15 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఉమ్మడి భాస్కర్ రెడ్డి రోడ్ యాక్సిడెంట్ లో మృతి చెందాడని విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది.

## అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా వయోజనులకు అక్షరాస్యత పరీక్షలు



**బాపట్ల మార్చి 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత ఉల్లాస్ పథకం కింద రాష్ట్రంలో అమలవుతున్న అక్షరాంధ్ర వయోజన అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా అభ్యాసకులకు అంచనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. గత సెప్టెంబర్ నుంచి వెలుగు--డీఆర్డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులు మరియు ఉపాధి హామీ శ్రామికులలో చదువు రాని వారిని గుర్తించి వారికి చదవడం, రాయడం, లెక్కలు చేయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చారు.ఈ అభ్యాసకులు నేర్చుకున్న నైపుణ్యాలను అంచనా వేసేందుకు ఎన్ఐఓఎస్ (జాతీయ సార్వత్రిక విద్యాలయ సంస్థ) మరియు ఎన్ఎల్ఎంఏ (జాతీయ సాక్షరతా మిషన్ అథారిటీ) ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ఏటీ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్) నిర్వహిస్తున్నారు. సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో మొత్తం 2867 మంది అభ్యాసకులు ఈ పరీక్షలు రాస్తున్నారు.పరీక్షా కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబూరావు, వయోజన విద్య అధికారులు, వెలుగు ఏపీఎం సురేష్ మరియు సీసీలు పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు. అధికారులు అభ్యాసకులకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ పరీక్షలను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ASI యువరాజ్ మృతి.







**ఆళ్లగడ్డ మార్చి 15(మధుసూదనరెడ్డి రిపోర్టర్ ) :** అంత్యక్రియలలో పాల్గొన్న నంద్యాల సబ్ డివిజన్ ాూ్రా ఎం. జావళి ్రూా గారు... నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ాూా× యువరాజ్ గారు బ్రెయిన్ స్ట్రోక్ తో చికిత్స పొందుతూ నిన్నటి దినం మృతి చెందడం జరిగింది. ఈయనకు ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు సంతానం.ాూా× యువరాజ్ గారు 1987 సంవత్సరం నందు కానిస్టేబుల్ గా ఎంపిక కావడం జరిగింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆదోని, శిరివెళ్ల, కొత్తపల్లి,బనగానపల్లి, కొలిమిగుండ్ల, నంద్యాల టౌన్ ,ఆళ్లగడ్డ రూరల్ మొదలగు పోలీస్ స్టేషన్లలో పనిచేయడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ్రూా గారి ఆదేశాలతో నంద్యాల సబ్ డివిజన్ాూ్రా ఎం.జావళి ్రూా గారు అంత్యక్రియలలో పాల్గొనడంతో పాటు పోలీస్ అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం నుండి అంత్యక్రియల నిమిత్తం మరియు ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ రూపంలో లక్ష రూపాయలను యువరాజ్ గారి భార్యకు అందజేయడం జరిగింది.పోలీసు శాఖ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వం నుండి రావలసిన అన్ని బెనిఫిట్స్ ను అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ాూ్రా మేడం గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ాూ్రా మేడం గారితో పాటు ఆళ్లగడ్డ టౌన్ జ× యుగంధర్ గారు, =ా× శ్రీనివాసులు, నంద్యాల జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు సామీ నాయక్, సభ్యులు లక్ష్మన్న, కిరణ్,పరమేష్, సుబ్బారాయుడు మరియు సిబ్బంది అందరు పాల్గొన్నారు
జిల్లా పోలీస్ కార్యాలయం నంద్యాల.

# ఎటపాకలో భారీగా గంజాయి పట్టివేత

### తప్పించుకునే క్రమంలో బస్టాండ్‌ను ఢీకొట్టిన కారు
### ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్
### 22 కిలోల గంజాయి స్వాధీనం

**ఎటపాక, మార్చి 15 (ప్రజాజ్యోతి):**చింతూరు నుండి భద్రాచలం మీదుగా హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న భారీ గంజాయి నిల్వలను ఎటపాక పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. వాహన తనిఖీల సమయంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించడంతో ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లు పట్టుబడగా, 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై జి. అప్పలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. నమ్మదగ్గ సమాచారం మేరకు ఆదివారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామ శివారులోని మాధవరావుపేట బస్ స్టాండ్ వద్ద విజయవాడ--జగదల్‌పూర్ (ఎన్‌హెచ్-30) జాతీయ రహదారిపై పోలీసులు, సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు.

**సినిమా ఫక్కీలో తప్పించుకునే ప్రయత్నం:**

ఈ సమయంలో చింతూరు వైపు నుండి వస్తున్న ఒక తెల్లటి స్విఫ్ట్ డిజైర్ కారు పోలీసులను గమనించి ఒక్కసారిగా ఆగింది. కారు డ్రైవర్ పోలీసుల నుండి తప్పించుకోవాలనే ఉద్దేశంతో వాహనాన్ని





వేగంగా వెనక్కి తిప్పబోయాడు. ఈ క్రమంలో కారు అదుపుతప్పి మాధవరావుపేట బస్టాండ్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో కారు డిక్కీ పూర్తిగా ధ్వంసమైంది. వెంటనే కారులోని ముగ్గురు వ్యక్తులు దిగి పక్కనే ఉన్న అడవిలోకి పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వెంటాడి వారిని అదుపులోకి తీసుకున్నారు.

**ఒడిస్సా నుండి హైదరాబాద్‌కు అక్రమ రవాణా:**

పోలీసులు కారును తనిఖీ చేయగా డిక్కీలో దాచిన 22 కిలోల గంజాయి బయటపడింది. దీని విలువ సుమారు రూ.3 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్‌కు ఈ గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు నిందితులు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారం. పోలీసులు గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారును సీజ్ చేశారు.

**అరెస్టయిన నిందితుల వివరాలు:**

పట్టుబడిన వారు ఒడిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన అభయ్ రాయ్ (22), నరోత్తమ్ హాల్దార్ (33), శిబా రాయ్ (19)గా గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై అప్పలరాజు తెలిపారు. అక్రమ గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# వైకాపా ప్రభుత్వ పరిపాలనలో స్మశానం అభివృద్ధి.




## రాష్ట్ర మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.

ముత్తుకూరు, మార్చి 15 (ప్రజాజ్యోతి) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో ముత్తుకూరు మండల కేంద్రంలో ముస్లింల స్మశాన వాటికను అభివృద్ధి చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన ముత్తుకూరు మండల కేంద్రం పెద్ద మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి విచ్చేశారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారు. ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున మాజీ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ రహీం, షేక్ నవీద్ భాషా,తాజ్ , సిరాజ్,రవూఫ్ ,షమ్ము లు ఆధ్వర్యంలో గజమాలతో సన్మానం జరిగింది. ముస్లిం మత పెద్దలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో ముస్లిం మైనార్టీలతో కలిసి మాజీ మంత్రి అల్లాను ప్రార్థించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ముస్లిం కుటుంబాలు అతి పవిత్రంగా భావించే రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం కుటుంబాలు కఠోర నియమాలతో ,ఉపవాస దీక్ష ప్రారంభించి, పవిత్రమైన ఇఫ్తార్ విందుతో ముగించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు.– అతి పవిత్ర మైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి పేర్కొన్నారు. – ముత్తుకూరు మండల కేంద్రంలో గత 12 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆహ్వానిస్తూ భాగస్వామ్యం చేయడం, స్థానిక ముస్లిం కుటుంబాలకు ఆనవాయితీగా ఉందన్నారు. శాంతి, సహనం, దయాగుణంతో, మెలగాలని రంజాన్ మనకు అందించే సందేశం అని తెలిపారు. నమ్మకానికి, విశ్వాసానికి, ప్రతీకగా నిలిచే ముస్లిం సమాజం అంటే ప్రతి ఒక్కరికి గౌరవం ఉందని మాజీమంత్రి ఈ సందర్భంగా మీడియాతోతెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లిం, మైనార్టీల, అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించిన ఘనత ఉందన్నారు. ముస్లిం కుటుంబాలకు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, జగన్మోహన్ రెడ్డి ముస్లిం కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉన్నాయని గుర్తు చేశారు. శాసనసభ్యునిగా, మంత్రిగా ముస్లిం కుటుంబాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, అవసరమైన సహాయ ,సహకారాలు అందించినామని తెలిపారు. ముస్లిం కుటుంబాలు నివసించే ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలవలు, నిర్మించడంతోపాటు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించినామని ఆయన వెల్లడించారు. ముత్తుకూరు మండల కేంద్రంలో ఎంతోమంది శాసనసభ్యులు మారినా, సుదీర్ఘకాలంగా ముస్లింల స్మశాన వాటిక నిరాధారణకు గురిందని ఈ సందర్భంలోముస్లిం సోదరులు కోరిన వెంటనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, తప్పక ప్రహరీ గోడ నిర్మించి ,అభివృద్ధి చేస్తామని ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేపట్టగానే ముస్లిం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించి ,అభివృద్ధి పనులు చేపట్టి, స్మశాన వాటిక స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా రక్షించినామని మాజీ మంత్రి కాకాణితెలిపారు. అధికారం ఉన్నా , లేకపోయినా ముస్లిం కుటుంబాలకు ఎల్లవేళలా అండదండలు అందిస్తామన్నారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే ఇఫ్తార్ విందుకు, ఆహ్వానించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని మాజీమంత్రి పేర్కొన్నారు. ముస్లిం కుటుంబాలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అయోధ్యలో ఆధ్యాత్మిక సందడి - సాంస్కృతిక వేడుకలకు ఆహ్వానం

**హోళగుంద, మార్చ్ 15, ప్రజా జ్యోతి న్యూస్–:**– కర్ణాటక రాజా బయలు నాటక కళాకారుల సంఘం శ్రీ బసవేశ్వర సామాజిక సాంస్కృతిక కళా ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రామ మందిరం ఆవరణలో 24.05.2025.న అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని బసవేశ్వర సామాజిక కళాకారుల ట్రస్ట్ నాయకులు విశ్వనాథ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక, ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల సాంస్కృతిక వైభవాన్ని చాటే ఈ ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రత్యేక అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా బయలు నాటకములు, సాంప్రదాయ రంగస్థల నాటకం,రామాయణ నాటకం (రామలీలా), అయోధ్య రామయ్య, యక్షగానం, భజనలు, జానపద గీతాలు, తోగలు (తోలుబొమ్మలాట), కురుక్షేత్ర, వీరగాసె నృత్యం, రామాయణ, మహాభారత ఆధారిత నాటకాలు నిర్వహించుటకుకర్ణాటక, ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల ఆసక్తి గల కళాకారులు ఈ అవకాశాన్ని కళా బృందాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మరిన్ని వివరాలకు 9481941999 ఈ నెంబర్కు సంప్రదించాలని కోరారు. ఇంతటి గొప్ప సాంస్కృతిక మహోత్సవంలో ప్రాథమిక భాగస్వామ్యానికి పాలుపంచుకోవాలన్నారు.

# గోదావరిలో ముగ్గురు గల్లంతు..

## ఒకరుమృతి, ఇద్దరు సురక్షితం..



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం మండలం అయినాపురంకు చెందిన ఒక వ్యక్తి మృతిచెందగా అతని మృతదేహాన్ని అంత్యక్రియల కొరకు అయినాపురం గోదావరిచెంతకు తీసుకువెళ్లారు. అంత్యక్రియల అనంతరం గోదావరిలో స్నానమాచరిస్తూ ముగ్గురు గల్లంతుకాగా, ఇద్దరిని స్దానికులు రక్షించారు..మరొక యువకుడు మట్టపర్తి భానుప్రసాద్(20) మృతదేహం లభ్యమయింది. అంత్యక్రియలకు వెళ్లినవ్యక్తి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి..

# ఘనంగా ప్రారంభమైన పైడితల్లి అమ్మవారి యాత్ర మహోత్సవం

## – భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు

## – అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మహిళలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ పొందూరు పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారం నాడు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతీ ఏటా శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంటారు. ఉత్తరాంధ్ర తో పాటు రాష్ట్రం నలు మూలలు నుండి ఒరిస్సా రాష్ట్రాల నుండి ప్రజలు తరలివచ్చి అమ్మవారికి మ్రొక్కులు చెల్లించుకుంటారు. పొందూరు పట్టణం తో పాటు పరిసర ప్రాంతాలలో పుట్టబోయే పిల్లలకు అమ్మవారి పేరు నామకరణం చేయడం ఇక్కడ ఆనవాయితీ. ఏ కోరిక కోరిన ఆ కోరికను అమ్మవారి నెరవేరుస్తారని భక్తుల విశ్వాసం. మూడు రోజుల పాటు అది,సోమ,మంగళ వారాలలో జరగనున్న యాత్రా మహోత్సవాల్లో భాగంగా రుద్రాభిషేకం, సహస్ర నామాలతో కుంకుమార్చన నిర్వహించనున్నారు. వీటితోపాటు సారంగధర నాటక ప్రదర్శన నిర్వహించారు. 16వ రాత్రి తారక్ ఈవెంట్స్ వారిచే డాన్స్ హంగామా ,17 వ తేదీ సత్య హరిశ్చంద్ర నాటకం నిర్వహించనున్నారని ఆలయ కమిటీ అధ్యక్షులు అనకాపల్లి శివ కుమార్ ,సభ్యులు తెలిపారు. మూడు రోజుల పాటు అమ్మవారు వివిధ అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారు. సుదూర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులు ఇబ్బంది పడకుండా ,ప్రశాంతమైన వాతావరణం లో అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. ఎక్కడా కూడా భక్తులకు ఇబ్బంది కలగకుండా బారిగెట్లు,త్రాగునీరు,ప్రాంగణంలో ఎటువంటి అసంఘటిత సంఘటనలు జరగకుండా ఎస్. ఐ సత్యన్నారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.



# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనపై జరిగే జన చైతన్య జీపు జాతను జయప్రదం చేయండి

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మర్చి 15 (ప్రజా జ్యోతి) :** డ్రగ్స్ గంజాయి నీ వ్యతిరేకిస్తూ యువతను చైతన్యపరిచే విధంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 17,18 న రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా జన చైతన్య జీపు జాత నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్,ఎస్కేఆదిల్ తెలిపారు ఆదివారం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు జాత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువతను పట్టిపీడిస్తున్న మహమ్మారి డ్రగ్స్ మరియు గంజాయి వీటి బారిన పడి యువత తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అటు తల్లిదండ్రులకు, ఇటు సమాజానికి పనికి రాకుండా పోతున్నారని అన్నారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. డ్రగ్స్, గంజాయి మాఫియాను నిర్మూలించాలన్నారు. విద్యా సంస్థల వద్ద ట్రాస్క్. ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై పాఠ్యపుస్తకాలలో ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చాలన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక మత్తు పదార్థాల విముక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బద్వేల్ లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని తద్వారా క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ప్రధానంగా యువత చెడు మార్గాల వైపు ఉపాధి లేకనే ఎక్కువ ముగ్గు చూపే అవకాశం ఉందని కావున ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఉపాధి కల్పించాలని కోరారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు జాత ద్వారా యువతను చైతన్య పరుస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ వెళ్తామన్నారు 17,న బద్వేల్ లో జీపు జాత ప్రారంభమై మైదుకూరు ప్రొద్దుటూరు జమ్మలమడుగు మండలం కమలాపురం నియోజకవర్గాల మీదగా వెళ్తూ 18,వ తేదీ సాయంత్రం జాత కడపలో ముగుస్తుంది అన్నారు ఈ జాతను యువత ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి,సుధాకర్ సహాయ కార్యదర్శి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# రైతన్న మీకోసం వారోత్సవాలు

**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంలో ఈ నెల 16 నుంచి 25 వరకు నిర్వహించనున్నట్లు కాట్రేనికోన మండల వ్యవసాయ అధికారి బి.మృధుల తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయిలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి ప్రత్యక్షంగా కలుసుకుని పంటల స్థితి, వ్యవసాయ సమస్యలు, సూచనలు తెలుసుకోనున్నారు. అలాగే రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మార్కెట్ పరిస్థితులు, పంటల సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు.రైతు సేవా కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో వీఏఏలు, పశుసంవర్ధక, మత్స్య, రెవెన్యూ, ఇంజనీరింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రతి రోజు గ్రామాల్లో రైతుల ఇళ్లను సందర్శిస్తూ వారి సమస్యలను నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు.అదేవిధంగా ఫార్మర్ ఐడి నమోదు, ఈ–పంట వివరాలు, డిజిటల్ వ్యవసాయ సేవలు పై కూడా రైతులకు వివరించనున్నారు. వాతావరణ మార్పులు, ఎల్నినో ప్రభావం వంటి పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు.రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి వారు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల పెద్ద పోలిరెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 15 (ప్రజా జ్యోతి) :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాస దినాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం సిద్ధవటం రోడ్డు లోని పెద్ద మసీదులో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందును వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల పెద్ద పోలిరెడ్డి ఏర్పాటు చేశారు, ముస్లిం సోదరులు కమిటీ సభ్యులు వారికి సాధర్వంగా ఆహ్వానించి సత్కరించారు, అనంతరం పలువురు ముస్లింల పెద్దలతో కలిసి వారు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా వంకెల పెద్ద పోలిరెడ్డి మాట్లాడుతూ అల్లా దయ వల్ల ఉపవాసాలు చేస్తున్న ప్రతి ముస్లిం సోదరులు అందరికీ మంచి జరగాలని వారు ఆకాంక్షించారు, అనంతరం ఫాతిమా మసీద్ ప్రాంగణంలో పలువురికి ఇఫ్తార్ విందును వారి చేతుల మీదుగా వడ్డించి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీ స్టేట్ డైరెక్టర్ షేక్ అల్లా బకాస్, వైఎస్ఆర్సిపి యువజన విభాగం నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కామిరెడ్డి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ హాసన్, టిడిపి నాయకులు మహబూబ్ బాషా (బిగ్ బాస్) కౌన్సిలర్ భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 6 రోజుల పాటు రైతన్న మీకోసం వారోత్సవాలు.

## వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమిష్టి సహకారంతో రైతన్న మీ కోసం వారోత్సవాలు.

## వ్యవసాయి శాఖ రూపొందించిన 5 పంచ సూత్రాల గురించి రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే రైతన్న మీకోసం కార్యక్రమ ఉదేశ్యం – ఏఓ క్రిష్ణారెడ్డి.

**మార్చి 15 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలో రేపటి నుండి 6 రోజుల పాటు అనగా 16 నుండి 18 వరకు అలాగే 23 నుండి 25 వ తేదీ వరకు రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల సూచనల ప్రకారం గ్రామాల్లో ఉన్న రైతు కుటుంబాలను స్వయంగా వారి ఇంటివద్దకే వెళ్లి వ్యవసాయ శాఖ రూపొందించిన 5 పంచ సూత్రాల గురించి వివరించడం జరుగుతుంది అన్నారు.ఇందులో ముఖ్యంగా నీటి భద్రత, డిమాండు ఆధారిత పంటలు సాగు చేయడం,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ నుండి పూర్తి మద్దతు మొదలగు అంశాల గురించి వివరించి చర్చించేందుకు ప్రతి రైతు కుటుంబం ఇంటికి వెళ్లి 15 నుండి 20 నిమిషాల పాటు బృందం సభ్యులు సమయం కేటాయిస్తారని తెలిపారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో సచివాలయ పరిధిలో పని చేస్తున్న రైతు సేవా కేంద్ర సిబ్బంది, పశుసంవర్ధక సిబ్బంది,ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎనర్జీ అసిస్టెంట్,అభ్యుదయ రైతులు, పకృతి వ్యవసాయ సిబ్బంది,సహకార సంఘం సభ్యులను టీం మెంబెర్స్ గా ఏర్పడి 3 బృందాలుగా విడిపోయి రైతు కుటుంబాల దగ్గరికి వెళ్లి పై విషయాల గురించి సవివరంగా చర్చించి అవగాహన కల్పిస్తారన్నారు.కావున రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతు సోదరులు కూడా స్వచ్ఛందముగా పాల్గొనాలన్నారు. గ్రామాల్లోకి వచ్చిన బృందం సభ్యులకు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి రైతు సోదరులను కోరారు .

# మరోసారి మానవత్వం చాటుకున్న పాత్రికేయులు నాగరాజు




**హిందూపురం : ప్రజా జ్యోతి న్యూస్; మార్చి 15:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: హిందూపురం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం పలువురి వృద్ధులకు ఎండ తీవ్రత ఉన్నందున తన వంతుగా చిన్న సహాయం పాదరక్షల అందజేసి మరోసారి మానవత్వం చాటుకున్న పాత్రికేయులు నాగరాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను కొన్నేళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా తనవంతుగా చిన్న సహాయం వృద్ధులకు చేశానని ఎండ తీవ్రత లో వృద్ధులు పాదరక్షలు లేకున్నా వారిని చూసి చలించి పోయి అలాంటి వారికి అందజేయాలని తనవంతుగా చిన్న సహాయం చేశానని అన్నారు వృద్ధులు వారి ఆనందంతో చల్లని దీవెనలతో అభినందించారని పేర్కొన్నారు అంతే కాకుండా ఇంకా మున్ముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని అని అన్నారు

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఇస్తే కుటుంబంలో పండగా



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి = 15 :** ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మైనారిటీ సోదరులకు ఒక్క పొద్దులు ఉన్న ముస్లిం సోదరులకు అల్లా ఆశీస్సులు కలిగి ఉండాలని బిజెపి నాయకుడు కాలింగిరి రాముడు ప్రార్థనా.?? ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు మసీదులకు ఇస్తారపు విందు ఇవ్వటం కన్నా ప్రజలకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తే కుటుంబ సభ్యులంతా కలిసి రంజాన్ పండుగ చేసుకుంటారు. కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు మంత్రుల సీఎం ఈ దిశగా ఆలోచించటం లేదు. ముస్లిం మహిళలు బాలికలు పిల్లలు కూడా రంజాన్ ఉపవాసం ఉన్నారు కదా ..!

కుటుంబమంతా ఆనందం ముఖ్యమా? మసీదుల కు మాత్రమే ఇస్తరపు విందు ముఖ్యమా? దీని విషయంలో రాజకీయ నాయకులు ఆలోచనలు చేసి ముస్లిం మహిళ ప్రజలకు అందుతుందో దానిమీద నిర్ణయం తీసుకోవాలని కాలింగిరి రాముడు కూటమి ప్రభుత్వ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

బిజెపి పార్టీ అన్ని మతాల ప్రజలకు అతీతంగా ఉంటుంది .

బిజెపి పార్టీ ముస్లిం మైనారిటీ మరియు క్రిస్టియన్ ప్రజల పై కక్ష సాధిస్తుందని తప్పుడు ఆరోపణలు చేస్తూ బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు.

ా్రవీ నరేంద్ర మోడీ నాయకత్వం అన్ని మతాల వారికి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అన్ని మతాల వారికి చేకూర్చేలా సమన్వయం చేస్తున్నారు.

ఇప్పుడున్న ఇరాక్ ఇరాన్ అమెరికా యుద్ధ పరిస్థితుల్లో ఇండియా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ మరియు ఇంధనం కాడయిల్ రవాణా విషయంలో ముందుచూపుతో జాగ్రత్తపరుచున్నారు. ఇండియా లో ఉన్న మేధావులందరికీ ఈ విషయం తెలుసు అని కాలింగిరీ రాముడు అన్నారు

# రాపాక గ్రామంలో ఉల్లాస్ నవభారత సాక్షరత



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలో ఉల్లాస్ నవభారత సాక్షరత కార్యక్రమాన్ని టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. 15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులను చదవడం , రాయడం ,ప్రాథమిక అంకెల జ్ఞనాన్ని నేర్పించడం , వయోజనుల్లో అక్షర వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. నిరక్షరాస్యులను ,అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 100 మంది నిరక్షరాస్యులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు,బ్రహ్మినాయుడు , సంచాన మాధవ్ ,పిసిని శివ , వెలుగు సిబ్బంది , అంగన్వాడీ సిబ్బంది , స్కూల్ చైర్మెన్ శేషగిరి ,ఫీల్డ్ అసిస్టెంట్లు రామానాయుడు తదితరులు పాల్గొన్నారు

# మక్కాను అభినందించిన నాగబాబు



**జి సిగడాం, ప్రజా జ్యోతి:** తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు కుమారుడు మక్కా శ్రేయాన్స్ నాయుడు రాజాం పట్టణంలో గల ప్రభాకర్ ప్రైవేట్ పాఠశాలలో 4వ తరగతి చదువుతూ సిల్వర్ జోన్ సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి ఒలింపిక్ యాడ్ గణితం లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ , ఇండియా లో 179వ ర్యాంక్ సాధించిన శ్రియాన్స్ నాయుడు ను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు నాయుడు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ కష్టపడి చదివి భవిష్యత్తు లో మరింత ఉన్నత స్థాయికి రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈయన తండ్రి తూర్పు కాపు సామాజిక వర్గం రాష్ట్ర అధ్యక్షుడ. ఈ కార్యక్రమంలో మక్కా సాయిబాబు నాయుడు, విశ్వక్ ,పార్టీ కార్యదర్శి లు పి అప్పల నాయుడు ,సి.హెచ్ పైడి రాజు ,వి శ్రీనివాసరావు , దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన జర్నలిస్ట్ నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు

## – ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్

## శ్రీ సత్య సాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఏ హెచ్ అంజి



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: మార్చి 15:** శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి: హిందూపురం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న వృద్ధులకు తీవ్రమైన ఎండలతో పాదరక్షములు లేకుండా నడుస్తున్న వారిని చూసి చలించి వారికి పాదరక్షములు అందజేసి మానవత్వం చాటుకున్న పాత్రికేయులు నాగరాజు ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ శ్రీ సత్యసాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఏహెచ్ అంజి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మీడియాతో మాట్లాడుతూ పాత్రికేయులు నాగరాజు ప్రతిసారి పేదలకు వృద్ధులకు అన్నదానం చేయడం సహాయం కోరి వచ్చిన వారికి తన వంతుగా తనకున్న సామర్థ్యంతో సాయం చేయడం తనకున్న గొప్ప లక్షణము అని తాను బాల్యం నుంచి అనుభవించిన కష్టాలను ఎవరు అనుభవించకూడదు అని అంకితభావంతో కష్టంలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ తనకు తోచిన సాయం చేస్తూ ఈ ప్రజా సేవ అంకితమైన పాత్రికేయులు నాగరాజు కు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ శ్రీ సత్య సాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఏహెచ్ అంజి

# బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్సీరామ్ 92 వ జయంతి రాయలసీమ జోనల్ సభ ఘనంగా విజయవంతం





**మార్చి ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** ఆంధ్రప్రదేశ్ రాయలసీమ జోనల్ బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరామ్ 92వ జయంతి ఉత్సవాలను ఆదోని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయలసీమ జోనల్ లో ఉన్నటువంటి ఆరు జిల్లాల నుండి రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా ఇన్చార్జులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు,పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. జయంతోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస్ కూడలి నందు ఉన్నటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి అక్కడి నుండి డీజే ద్వారా ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా శ్రీనివాస్ కూడలి నందు ఏర్పాటు చేసినటువంటి మాన్యవర్ కాన్షిరం కటౌట్కు పూలమాలలు వేసి ఘనంగా జయంతోత్సవ వేడుకలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ముఖ్య అతిథులు ఆర్ జె. మల్లికల్లు బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాణం చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సేవసంత్రాలు తీసుకొచ్చి నటువంటి మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ ఓటు రాజ్యం ఎలా ఉంటుందో నిరూపణ చేసినటువంటి మహోన్నత వ్యక్తి అని, ఈ కార్యక్రమంలో మాట్లాడారు అదేవిధంగా మ రొక ముఖ్య అతిథిగా పాల్గొన్న చిందనూరు నాగరాజు బీసీలకు నిజమైన రాజ్యాధికారం రావాలంటే కేవలం బహుజన సమాజ్ పారీ ్టతోనే సాధ్యమని ఆ పార్టీ వైపు బీసీలందరూ చైతన్యవంతమై బహుజన రాజ్యం తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అన్నది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగులైన ప్రతి ఒక్కరికి ఒక రక్షణ గోడ లాంటిది పార్టీ ఎంత బలోపేతం అయితే వాళ్ల యొక్క ఉద్యోగం కూడా అంతా భద్రతగా కలిగి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు గద్దల నాగభూషణం, గోవిందు, శ్రీరాములు,రాష్ట్ర వాల్మీకి బాయ్ చార్ కమిటీ కన్వీనర్ బోయ రవికుమార్, జిల్లా ఇన్చార్జిలు గాడి అరుణ్ కుమార్, మౌలాలి , ఓబయ్య , కర్నూల్ సిటీ కన్వీనర్ సాదిక్ భాష ,జిల్లా అధ్యక్షులు అయిన గుదిపి సామేలు, కాసాని నాగరాజు, యుగంధర్,గద్దల లాజర్, నాగరాజు పాల్గొని విజయవంతం చేశారు. నియోజకవర్గ కమిటీ సభ్యులు,మండల కమిటీ సభ్యులు, సెక్టర్ బూత్ కమిటీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కూనవరం టీడీపీ కీలక సమావేశం

## పార్టీ బలోపేతంపై నాయకుల దిశానిర్దేశం

## పూర్తి స్థాయి మండల కమిటీ ఏర్పాటు నిర్ణయం

## 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమానికి డోర్ టు డోర్ ప్రచారం

## డిజిటల్ యాప్‌ల వినియోగంపై కార్యకర్తలకు సూచనలు





**కూనవరం, మార్చి 15 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలంలో తెలుగుదేశం పార్టీ కీలక సమావేశం ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఉత్సాహంగా జరిగింది.మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం వంటి అంశాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మండలంలో త్వరలోనే పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయాలని నిర్ణయించారు.అలాగే కార్యకర్తలు సాంకేతికతను వినియోగించుకోవాలని, మై టీడీపీ యాప్, స్టేట్ టు బూత్, లీడర్స్ యాప్లను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించాలని నాయకులు సూచించారు. ఈ నెల 16, 17, 18 తేదీలలో నిర్వహించనున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమం విజయవంతం చేయడానికి కార్యకర్తలందరూ డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వివరించాలని తీర్మానించారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనున్న నేపథ్యంలో మండలంలో మారబోయే రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ వ్యూహాలపై కూడా నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుకుగా తీసుకెళ్లడమే లక్ష్యమని మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు చెలిని ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు మడకం చిన్ని, చింతం రమేష్, మండల ట్రెజరర్ సోమక సత్యనారాయణ, కార్యదర్శులు పైదా రాజయ్య, బట్టు భాస్కర్ రావు, నాచుపల్లి వెంకటేశ్వర్లు, పారి సోమయ్య, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోసం రాము తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప నగరంలో అర్ధరాత్రి కమిషనర్ అకస్మిక తనిఖీ



**కడప ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 15 :** కడప నగరపాలక సంస్థ నగర కమిషనర్ రాకేష్ చంద్ర నిన్న అర్ధరాత్రి 2:30 గంటల సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో అకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీపింగ్ వాహనాల డ్రైవర్లను అడిగి వారు ప్రతిరోజూ ఎన్ని గంటలు పని చేస్తున్నారో, అలాగే ఏ ఏ రోడ్లలో స్వీపింగ్ నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. ప్రతిరోజూ కేటాయించిన రోడ్లను తప్పనిసరిగా శుభ్రపరచాలని సూచించారు. పనిలో ఏ విధమైన నిర్లక్ష్యం ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదే విధంగా స్వీపింగ్ మెషిన్ వాహనాల్లో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించి వాటి వివరాలను నమోదు చేశారు. ఆ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కమిషనర్ రాకేష్ చంద్ర తెలిపారు.

# శ్రవణా నక్షత్రం సంధర్భంగా ప్రత్యేక పూజలు.





**చాగలమర్రి , మార్చి 15( దర్శన్ వల్లంకొండు ప్రతినిధి ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం ముడురాళ్లపల్లె గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామికి శ్రవణా నక్షత్రం సందర్భంగా పూజారి దుర్భాక అనిల్ కుమార్ శర్మ అర్చకత్వంలో శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారికి దేవస్థానం వారిచే వెంకటేశ్వర స్వామి వ్రతం నిర్వహించారు.అదే విధంగా వ్రతంలో స్వామి అమ్మవార్లకు ఉభయదారులుగా పులి ఓబులరెడ్డి ధర్మపత్ని పులి విజయమ్మ పాల్గొన్నారు .వ్రతంలో పాల్గొన్న వారు వల్లం నాగప్రతాప్ సతీమణి రేణుకాదేవి , విష్ణువర్ధన్ , తన్మయి , కటకం పార్థసారథి సతీమణి పార్వతి కుమారుడు వెంకట లక్ష్మణ్ , అభిలాష్ , వెంకటేష్ , ప్రియ , ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి భక్తి శ్రద్ధలతో తిలకించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పులి చిన్న ఓబుల్ రెడ్డి( రిటైర్డ్ ఇంజనీర్ ) ధర్మపత్ని పులి పద్మావతి , రామేశ్వరెడ్డి , సుదర్శన్ రెడ్డి , మహేశ్వర్ రెడ్డి , అరుణ , గ్రామ ప్రజలు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# నడిగోదావరిలో నిలిచిన 'ఫెర్రీ'.. ప్రయాణికుల విలవిల!

### కూనవరం - రుద్రంకోట మధ్య పడవ నిలిపివేత..

### ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న జనం







**కూనవరం, మార్చి 15 (ప్రజాజ్యోతి):** కూనవరం-రుద్రంకోట మధ్య గోదావరి నదిపై నడుస్తున్న ఫెర్రీ పడవ ఆదివారం ప్రయాణికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. సాంకేతిక లోపమో లేక నిర్లక్ష్యమో తెలియదు కానీ, ఒకే రోజు రెండుసార్లు నడి నదిలో పడవ ఆగిపోవడంతో ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపారు. ఘటన వివరాల్లోకి వెళితే..ఆదివారం మధ్యాహ్నం అధిక సంఖ్య ప్రయాణికులతో బయలుదేరిన పడవ, నది మధ్యలోకి వెళ్లగానే ఒక్కసారిగా ఆగిపోయింది. చుట్టూ నీరు, ఎటు వెళ్లాలో తెలియని స్థితిలో ప్రయాణికులు గంటల తరబడి నరకయాతన అనుభవించారు. ఆ తర్వాత పునరుద్ధరించినప్పటికీ, తిరిగి సాయంత్రం 5 గంటల సమయంలో మరోసారి పడవ మధ్యలోనే నిలిచిపోయింది. చీకటి పడుతున్న వేళ మళ్లీ పడవ ఆగిపోవడంతో మహిళలు, చిన్న పిల్లలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిబంధనలు గాలికి.. వసూళ్లు మెండు! ప్రయాణికుల భద్రతను పాటదారుడు (కాంట్రాక్టర్) పూర్తిగా గాలికి వదిలేశారని స్థానికులు మండిపడుతున్నారు. లైఫ్ జాకెట్ల కొరత: పడవలో ప్రయాణికుల సంఖ్యకు తగినన్ని లైఫ్ జాకెట్లు లేకపోవడం గమనార్హం. ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటని జనం ప్రశ్నిస్తున్నారు. అధిక ధరలు: నిర్ణీత చార్జీల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా: ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా రాత్రి సమయాల్లో కూడా పడవ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు స్పందించాలి.. పదేపదే మొరాయిస్తున్న పడవతో ప్రమాదం పొంచి ఉందని, అధికారులు తక్షణమే స్పందించి పాటదారుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనల ప్రకారం పడవ ప్రయాణం సాగేలా చూడాలని, రాత్రి ప్రయాణాలను నిరోధించాలని కోరుతున్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

### --ఆయన చరిత్రను ప్రతి ఒక్కరు చదవాలి

### --బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు హాలహర్వి బోయ భీమయ్య

### -- బిజెపి మండల అధ్యక్షులు మఠం రాజశేఖర్



**నందవరం మార్చి 15(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలో ముత్తన్న థియేటర్ ఆవరణంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ పరమహంస ఆదేశాల మేరకు బిజెపి కిసాన్ మోర్చా నందవరం మండల అధ్యక్షులు హాలహర్వి బోయ భీమయ్య, బీజేపీ నందవరం మండల అధ్యక్షులు మఠం రాజశేఖర్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపిన వ్యక్తి దీనదయాళ్ అని కొనియాడారు.ఆయన చరిత్రను ప్రతీ ఒక్కరు చదవాలన్నారు.అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నామని అన్నారు. దేశంలో జరుగుతున్న ఎన్నో విషయాలు ఈ కార్యక్రమంతో ప్రజలకు చేరవేస్తున్నారన్నారు. అలాగే మండలంలో ప్రతి గ్రామంలో నాయకులను కార్యకర్తలను కలుపుకొని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ బిజెపి అధ్యక్షులు విజిఏ దయాసాగర్,మండల బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ గవ్వల నారాయణ,బిజెపి నాయకులు హాలహర్వి అమృత్,దేవపుత్ర ,మాల కాశీం,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులకు సకాలంలో పంపిణీ జరిగేలా చర్యలు

### - ప్రత్యేకంగా పర్యవేక్షించిన హెచ్.డి.టి శ్రీధర్ , సీనియర్ అసిస్టెంట్ జనక చక్రవర్తి



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు హెచ్.డి.టి శ్రీధర్ , సీనియర్ అసిస్టెంట్ జనక చక్రవర్తి పొందూరు మండల కేంద్రంలో ఆదివారం నాడు ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్ద ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఎటువంటి ఇబ్బందులకు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే వినియోగదారులకు సక్రమంగా గ్యాస్ పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టారు. వినియోగదారులు ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. శనివారం ,ఆదివారం సెలవు దినాలు అయినప్పటికీ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేశారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

### - ఉజ్వలమైన భవిష్యత్తుకు ముందడుగు వేయాలి

### - పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు

### - భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

### - అఖిల భారత రెడ్డి సంఘం రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి



**దువ్వూరు, మార్చి 15 ( ప్రజా జ్యోతి )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు హాజరుకాబోతున్న లక్షలాది మంది విద్యార్థులకు అఖిలభారతి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి , రాష్ట్ర రైతు విభాగం ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి లు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భవిష్యత్తుకు తొలిమెట్టుగా ఈ పరీక్షలను ప్రతి విద్యార్థి ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని కోరారు. భయం, ఆందోళన, ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని, మీలోని ప్రతిభను నమ్ముకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థినీ విద్యార్థులకు పిలుపునిచ్చారు.
పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయిన నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉజ్వలమైన భవిష్యత్తుకు ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.

# నిరక్షరాస్యులైన వయోజనులకు ఉల్లాసంగా పరీక్షలు





**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అక్షర ఆంధ్ర పేరుతో నిరక్ష్య రాస్యులు అయిన వయోజనులకు వంద రోజులు పాటు రోజుకు ఒక గంట చొప్పున వంద గంటలు వెలుగు సంఘ సభ్యులు , ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లు , మేట్ లు సహకారం తో జిల్లా వయోజన విద్య శాఖ అధికారులు అందజేసిన బుక్స్ , ఇతర మెటీరియల్ ద్వారా అక్షరాస్యులు గా తీర్చి దిద్దిన వారికి ఆదివారం నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సంబంధిత పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు మొదలగు చోట్ల రెండు గంటలు పాటు పరీక్ష నిర్వహించారు. అభ్యర్థులు పొందిన మార్కులు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సహాయాకులకు ఇచ్చిన యాప్ లో అప్లోడ్ చేశారు. అందులో భాగంగా పొందూరు మండలం లో గల ఇరవై ఏడు సచివాలయాల పరిధిలో రిజిస్టర్ అయిన నాలుగు వేల మూడు వందల ఇరవై మూడు మంది వయోజనులు పరీక్ష వ్రాసారు. వీటితోపాటు కేశవదాసుపురం, నరసాపురం పరీక్ష కేంద్రాలను జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు అల్లు సోమేశ్ గారు తనిఖీ చేసి ఈ అక్షరాశ్యత భావి జీవితం లో ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలియజేసారు. వారితో పాటు సర్పంచ్ ప్రతినిధి మొఖర శంకరరావు,టి. ఎన్ .టి.యు.సి జిల్లా అధ్యక్షులు గాడు నారాయణ రావు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. కింతలి పరీక్ష కేంద్రాన్ని ఎం. పి డి ఓ. సాహిని వాసుదేవరావు , కొంచాడ పరీక్ష కేంద్రాన్ని డిప్యూటీ ఎం. పి. డి ఓ. అప్పన్న , ఏం .ఈ.ఓ 2 పట్నాన రాజారావు,లోలుగు.. బి. కంచరం పరీక్ష కేంద్రాలను ఏ. పి. ఓ. పైల శ్రీనివాసరావు , ఏ. పి ఎం.. బి. రమణ మూర్తి ,రాపాక పరీక్షా కేంద్రాన్ని టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు పరిశీలించి లెర్నర్ లకు తగు సూచనలు తెలియజేసారు. ఇన్విజిలెటర్ లు గా వెల్ఫేర్ అసిస్టెంట్ లు వెలుగు వి. ఓ. ఏ లు.. ఫీల్డ్ అసిస్టెంట్ లు పరీక్ష నిర్వహణ లో విధులు నిర్వహించారు

# షాపులు, సంస్థలను 24 గంటలు తెరిచి ఉంచే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తున్నాం

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**మదనపల్లె మార్చి 15 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం షాపులు, వాణిజ్య సంస్థలను ప్రతిరోజూ 24 గంటలు తెరిచి ఉంచుకోవచ్చని, యజమానులు కార్మికులతో నిరంతరం పనిచేయించుకోవచ్చని తీసుకున్న నిర్ణయాన్ని ఏఐటీయూసీ గా తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నిర్ణయం పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనమని ఏఐటీయూసీ అభిప్రాయపడుతోంది.కార్మికులకు ఇప్పటికే సరైన వేతనాలు, పని గంటలు, సెలవులు వంటి హక్కులు సక్రమంగా అమలు కావడం లేదు. అలాంటి పరిస్థితుల్లో షాపులు మరియు సంస్థలను 24 గంటలు నడపడానికి అనుమతించడం వల్ల కార్మికులపై మరింత ఒత్తిడి పెరుగుతుంది. యజమానులు కార్మికులతో ఎక్కువ గంటలు పనిచేయించుకునే ప్రమాదం ఉందన్నారు కార్మిక చట్టాల ప్రకారం రోజుకు 8 గంటల పని మాత్రమే చేయించాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పనిగంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇది కార్మికుల ఆరోగ్యంపై, కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మిక సమస్యలపై కనీసం కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.ఇటువంటి పరిస్థితుల్లో కార్మికులు కూటమి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎదురించి ఉద్యమిద్దాం అన్నారు

# టమాటా పంట పొలాన్ని పరిశీలించి -- రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే బివి



**గోనేగండ్ల మార్చ్ 15 (ప్రజాజ్యోతి):** మండలం ఒంటెదుదిన్నె గ్రామంలో టమాటా పంటను ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పరిశీలించారు. టమాటా తోటలను సందర్శించి రైతులతో మాట్లాడి పంట పరిస్థితులు, సాగు ఖర్చులు మరియు ప్రస్తుతం మార్కెట్ ధరలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి మరియు సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. మార్కెట్‌లో ధరలు పడిపోవడం వల్ల రైతులు నష్టపోయే పరిస్థితి వస్తే ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం ఉల్లి రైతులకు ఊరటగా ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకుందని గుర్తు చేశారు.టమాటా పంటలో నష్టపోయిన రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి తగిన సహాయం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే బీవీ రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం



**చింతూరు మార్చి. 15ప్రజాజ్యోతి** పోలవరం జిల్లా చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మద్దిగూడెంలో ఆదివారం రోజు స్థానిక సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్ రితీష్ ఠాగూర్, ఆదేశాలు మేరకు డి 141 బెటాలియన్ ఇన్స్పెక్టర్ ఎన్ మోహన్ రావు, ద్వారా ఉచిత సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో గ్రామీణ గిరిజన మహిళలకు ఫినాయిల్, వాషింగ్ పౌడర్, కొవ్వొత్తులు ,అగరవత్తులు, ఎలా తయారు చేయటం అనేది ప్రముఖ నిపుణులు విశాఖపట్నం శంకర్, ద్వారా నేర్పించడం జరిగింది. దీనివలన మహిళలు స్వయంగా తయారు చేసుకుని ఆర్థిక అభివృద్ధి చెందుతారని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలందరికీ తయారు చేసుకునేందుకు సామాగ్రి కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ, ఎస్ఐ, సిఆర్పిఎఫ్ సిబ్బంది, గ్రామ పెద్దలు, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాడు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన - మండల తెదేపా కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి



**దువ్వూరు, మార్చి 15 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం గుడిపాడు ముస్లిం మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన దువ్వూరు మండల టీడీపీ అధ్యక్షులు బోరెడ్డి రమణా రెడ్డి ఆదివారం ఏర్పాటు చేశారు.పవిత్ర ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో సౌహార్ద వాతావరణంలో సమయం గడిపారు.ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసం అందరికీ శాంతి, సౌభ్రాతృత్వం,సుభిక్షం తీసుకురావాలని ఆకాంక్షించారు.సామాజిక ఐక్యత, మత సామరస్యమే సమాజ అభివృద్ధికి బలం అని రమణారెడ్డి తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి : డీపీవో



**తాండూర్ :** పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డీ వెంకటేశ్వర్ రావు అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఆదివారం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. బోయపల్లి గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమంలో డీపీవో మాట్లాడారు. వాతావరణ పరిస్థితులతో సంబంధం లేకుండా పరిశుభ్రత కోసం నిరంతరం కష్టపడి పనిచేసే కార్మికులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలోని అన్ని మురికి నీటి కాలువలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, డ్రై వేస్ట్ ఎక్కడా కనిపించకుండా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించి కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పీపీఈ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జి అనిల్ కుమార్, సర్పంచ్ సుందిల్ల శంకరమ్మ, ఉప సర్పంచ్ నల్లల మహేష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం: బాల్క సుమన్




మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్-సీపీఐ కూటమి గెలుచుకుందని పేర్కొన్నారు. మెజారిటీ స్థానాలు గెలుచుకున్నప్పటికీ చైర్‌పర్సన్ ఎన్ని జరకుండా కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసు నేపథ్యంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌కు ఇవాళ బాల్క సుమన్ హాజరయ్యారు. అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ.. ప్రజాతీర్పునకు వ్యతిరేకంగా దౌర్జన్యంగా చైర్మన్ పీఠం దక్కించుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. గత నెల 16, 17వ తేదీల్లో చైర్‌పర్సన్ ఎన్నిక జరకుండా వివేక్ అడ్డుకున్నారని తెలిపారు. తనతో సహా 25 మంది బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు. రెండేళ్లలో సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని విమర్శించారు. మందమర్రి ఏరియాలో కాసిపేట 2 ఇంక్లైన్ బొగ్గు గని తెచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే అని బాల్క సుమన్ తెలిపారు. సింగరేణి ఏరియాలో మూడు వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత నాటి సీఎం కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. మంత్రి వివేక్‌కు ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటే కొత్త భూగర్భ గనులు తీసుకురావాలని సూచించారు. హైకోర్టు తీర్పు ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఎన్నికను అధికారులు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించాలని కోరారు.

## బీఆర్ఎస్‌లో చేరిన వార్డు సభ్యులు.. స్వాగతం పలికిన ఎమ్మెల్యే

**రెబ్బెన :** మండలంలోని గోలేటి గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గోలేటి గ్రామ సర్పంచ్ అజ్మీర బాబూరావు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు జుమ్మిడి అరుణ్, మిడిగొండ లక్ష్మి లింగమూర్తి ఆదివారం ఎమ్మెల్యే కోవలక్ష్మి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎ స్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, బీఆర్ఎస్ రెబ్బెన మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి, గుండి సర్పంచ్ జబరి రవీందర్, రాజంపేట ఉపసర్పంచ్ మామిడి లక్ష్మి, మాజీ సర్పంచ్ తోట లక్ష్మణ్, నాయకులు నిసార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళల నిరసన

**తుంగతుర్తి :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల పెంచిన గ్యాస్ ధరలను ( +ుం ్రాతీఅఎివం ) తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళలు గ్యాస్ సిలిండర్లతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. నిత్యావసరాల ధరలను అదుపులోకి తెచ్చి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు జటంగి రవి, మండల నాయకులు మల్యాల రాములు, మాజీఎంపీటీసీ ఇలైజర్, మాజీ సర్పంచ్ జటంగి మల్లమ్మ, మల్లయ్య, శ్రావణ్, సామెల్, విజయ్, వెంకన్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షీరాం మహారాజ్ 92వ జయంతి

### కాన్షీరాం చిత్రపటానికి పూల మాలు వేసి నివాళులర్పించిన ప్రజా నాయకుడు సీనియర్ దళిత నాయకులు



**హోళగుంద, మార్చ్ 15, ప్రజా జ్యోతి న్యూస్** -మండల కేంద్రమైన హొళగుంద లోని బాలాజీ పెట్రోల్ బంకులో ఆదివారం సాయంత్రం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్సిరాం 92వ జయంతిని ప్రజా నాయకుడు సీనియర్ దళిత నాయకులు చిన్నహ్యాట శేషగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా ప్రజా నాయకుడు సీనియర్ దళిత నాయకులు మాన్యశ్రీ కాన్షరామ్ చత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్షరామ్ గారికి జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం చిన్నహ్యాట శేషగిరి మాట్లాడుతూ

కాన్షీరామ్ 1934 మార్చి 15న పంజాబ్ రాష్ట్రంలోని రోపార్ (రూప్‌నగర్) జిల్లాలోని ఖవాస్‌పూర్ గ్రామంలో జన్మించారన్నారు.తండ్రి హరిసింగ్, తల్లి బిషన్ కౌర్. సైన్యంలో పనిచేసిన తాత ధోలేరామ్ క్రమశిక్షణ, స్వాభిమాన విలువలను కుటుంబంలో నాటారు.

కుల--మత--ఆర్థిక భేదాలను తృణీకరిస్తూ జీవించిన తండ్రి హరిసింగ్ ప్రభావం కాన్షీరామ్ ఆలోచనా ధోరణిపై గాఢంగా పడిందన్నారు.డెహ్రాడూన్‌లో ఉన్నత విద్య పూర్తి చేసిన అనంతరం, ఇండియన్ జియోలాజికల్ సర్వే విభాగంలో ఉద్యోగం సాధించారు. తరువాత పుణెలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిలిటరీ ఎక్స్‌ప్లోసివ్స్‌లో పరిశోధనాధికారిగా పనిచేశారు. అయితే ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నప్పటికీ, వ్యవస్థాగత కులవివక్షను ప్రత్యక్షంగా చూసిన అనుభవాలు ఆయనలో తీవ్ర ఆలోచనాత్మక మలుపు తెచ్చాయి. అక్కడినుంచే "వ్యవస్థను లోపలుండి సరిదిద్దడం సాధ్యం కాదు" అనే అవగాహన ఆయనలో బలపడింది.

అంబేద్కర్ ఆలోచనలతో ఐక్యత కోసం కాన్సిరాం ఆలోచన విధానాలు....కాన్షీరామ్ రాజకీయ--సామాజిక తత్వానికి ప్రాణం పోసింది బి.ఆర్. అంబేద్కర్ మాత్రమే. అంబేద్కర్ ప్రతిపాదించిన రాజకీయ ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం -- ఈ మూడు మూలసూత్రాలను కాన్షీరామ్ కార్యాచరణలోకి తెచ్చారు. అంబేద్కర్ "ఎడ్యుకేటి , ఆగిటేట్ , ఆర్గనైజ్ " అన్న నినాదాన్ని కాన్షీరామ్,శక్తి ఆర్గనైజ్ ఫస్ట్ , దేన్ ఏవెర్థింగ్ ఎల్స్ "గా రాజకీయ వ్యూహంగా మార్చారు.

1970లలో కాన్షీరామ్ స్థాపించిన బి ఎ ఎం సి ఇ ఎఫ్ (బాక్వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ) భారత రాజకీయాల్లో ఒక మైలురాయి. రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగాలు పొందిన వారు "పే బ్యాక్ టు సొసైటీ " చేయాలనే అంబేద్కర్ ఆలోచనను కార్యరూపం దాల్చించింది బి ఏ ఎం సి ఈ ఎఫ్ . ఇది కేవలం ఉద్యోగుల సంఘం కాదు -- బహుజన రాజకీయ శక్తికి మేధస్సు కేంద్రం.సైకిల్ -- హుండీ -- ఉద్యమం

ఒక సైకిల్, చేతిలో ఒక హుండీ -- ఇదే కాన్షీరామ్ ఉద్యమ మూలధనం. ఉత్తరప్రదేశ్ అంతటా తిరుగుతూ, ప్రజల నుంచే నిధులు సేకరించి, ప్రజల కోసమే రాజకీయ చైతన్యాన్ని నిర్మించారు. ఇది భారత రాజకీయాల్లో అరుదైన ఉదాహరణ. డబ్బుతో ఓట్లు కొనడం కాదు; ఓటు శక్తిని ప్రజలకు గుర్తు చేసిన సోషల్ ఇంజనీర్ కాన్షీరామ్..అని నిజమైన ప్రజాస్వామ్యం కోసం హక్కుల సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన ఆశయాలు ఎప్పటికీ చిరస్మరణీయమైనవని ప్రజా నాయకుడు సీనియర్ దళిత నాయకులు చిన్నహ్యాట శేషగిరి కొనియాడరు ఈ కార్యక్రమంలో సిహెచ్ నాగరాజు చలపతి భాస్కర రంగప్ప ఎర్రిస్వామి గోవిందరాజులు రమేష్ బాబు గంగప్ప మైనారిటీ నాయకుడు ఖాధర్ హనుమంతు (జార్జ్)తప్పిడి మల్లి నాగరాజ్ మృతుంజయ్ మల్లయ్య దేవేంద్ర నాగప్ప సాయి బేస్ సిద్దు అరుణ్ చిదానంద మూర్తి భాస్కర్ గోవిందు ఎర్రిస్వామి రంగప్ప రమేష్ బాబు రామయ్య గోపాల్ హనుమంతు మూర్తి యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటి కష్టాలతో సతమతం

ఆరుగాలం కష్టించి పనిచేసే అన్నదాతకు గడ్డు కాలం దాపురించింది. సాగు నీటి కష్టాలు తప్పడం లేదు. రోజురోజుకు భూగర్భ జలాలు పడిపోతున్నాయి. విద్యుత్ కోతలు మామూలే. పొట్ట దశలో ఉన్న పొలాలకు నీళ్లు సరిపోవడంలేదు. ఫలితంగా అనేక చోట్ల పంట పొలాలు ఎండిపోతున్నాయి. గతంలో ఎండాకాలంలోనూ జలకళను సంతరించుకునేవి. ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉంది. నీళ్లు లేక చెరువులు ఎండిపోతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 800 వరకు చెరువులు ఉన్నాయి. మూసీ పరీవాహక ప్రాంతాలైన భూదాన్ పోచంపల్లి, వలిగొండ, బీబీనగర్, రామన్నపేట చెరువుల్లో పరిస్థితి బాగానే ఉందని అధికారులు చెబుతున్నారు. రోజురోజుకు నీటి నిల్వలు పడిపోతున్నాయి. ఫిబ్రవరిలో జిల్లా సగటు 6.49 మీటర్లుగా నమోదైంది. జనవరితో పోలిస్తే ఒక మీటరు కిందకు పడిపోయింది. నారాయణపురంలో అత్యధికంగా 10మీటర్ల లోతులో నీళ్లున్నాయి. ఆత్మకూరు (ఎం)లో 9.87, రామన్నపేటలో 8.58, బొమ్మలరామారంలో 8.58, తుర్కపల్లిలో 8.14, రాజాపేటలో 7.42, యాదగిరిగుట్టలో 7.19 మీటర్ల కింద నీళ్లు ఇంకిపోవడంతో నీటి మట్టం పడిపోయింది.

**కరెంట్ కోతలు మామూలే..**

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకొంటున్న సర్కార్.. సరఫరాలో భారీ కోతలు విధిస్తున్నది. కనీసం 12 నుంచి 14 గంటలూ సరఫరా చేయడం లేదు. తెల్లవారు జామున 4 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే కరెంట్ అందుతున్నది. ఇందులో మధ్యలో కోతలు విధిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, స్టార్టర్లు కాలిపోతుండటంతో అదనపు భారం తప్పడంలేదు. జిల్లాలో అధిక శాతం మంది వరే సాగు చేశారు. అన్ని చోట్లా వరి పొట్ట దశకు వచ్చింది. ఈ సమయంలో సరిపడా నీరు అవసరం. చెరువులు ఎండిపోవడం, భూగర్భజలాలు ఇంకిపోవడం, బోర్లు వట్టిపోవడం, కరెంట్ కోతలతో నీరు దొరకడం కష్టమవుతున్నది. రాజాపేట, ఆత్మకూరు, రామన్నపేట, మోత్కూ రు తదితర మండలాల్లోని పొలాలు ఎండిపోయాయి. చేసేదేమీ లేక రైతులు పొలాల్లో బర్రెలు, గొర్రెలు మేపుతున్నారు.

**కాళేశ్వరం జలాలతో జీవం..**

ఇప్పుడున్న పరిస్థితుల్లో పలు మండలాలకు కాళేశ్వరం జలాలే జీవం పోయనున్నాయి. ఆ దిశగా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవడంలేదు. కొండపోచమ్మ రిజర్వాయర్ నుంచి జిల్లాలోకి కాళేశ్వరం జలాలు వస్తాయి. ఈ సీజన్‌లో ఇప్పటికే తుర్కపల్లి మండలంలోని చెరువులు కాళేశ్వరం జలాలతో కళకళలాడుతున్నాయి. గతంలో తుర్కపల్లి మండల నుంచి భువనగిరి మండలంతోపాటు, బీబీనగర్‌లోని పలు గ్రామాల్లోకి కాళేశ్వరం జలాలు వచ్చేవి. ఈ ఏడాది తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాలకు మాత్రమే నెలపాటు గోదావరి జలాలు వదిలారు. ఇక్కడి నుంచి బొమ్మలరామారం మీదుగా బీబీనగర్, భువనగిరి మండలాల్లో ని పలు గ్రామాలకు నీటిని తరలించే అవకాశం ఉంది. బిక్కేరు వాగు



పరీవాహకంలో నీటి కష్టాలు తప్పడంలేదు. గంధమల్ల రిజర్వాయర్ నుంచి కాళేశ్వరం జలాల విడుదలతో బిక్కేరు వాగు ప్రవహిస్తోంది. ఇది కొలనుపాక నుంచి మోత్కూరు మీదుగా అడ్డగూడూరు మండలానికి చేరుకుంటుంది. బిక్కేరు నుంచి జలాలను వదిలితే చెరువులు, చెక్ డ్యామ్‌లు జలకళను సంతరించుకుంటాయి. దీంతో భూగర్భ జలాలు పెరిగి, బోర్లు పోసే అవకాశం ఉంటుందని రైతులు చెబుతున్నారు.

**ఎండుతున్న వరి పొలాలు**

గుండాల, మార్చి 14: మండలంలోని పలు గ్రామాల్లో పొట్టకొచ్చిన వరి చేలు నీరు లేక నెర్రెలుబారి ఎండిపోతున్నాయి. చెరువులు, కుంటల్లో నీరు లేక భూగర్భ జలాలు పడిపోవడంతో నీరందక వరి పంట ఎండిపోతున్నది. వరి పంట పాలు పోసుకునే దశలో నీరు అధికంగా అవసరం. బోర్లు, బావుల్లో నీరు లేకపోవడంతో రైతులు వరుస తడులపై పంటలకు నీరందిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో వరుస తడులకు నీరందక పంటలను పూర్తిగా గొర్రెల మేతకు వదిలేస్తున్నారు. గుండాల మండలంలోని బిక్కేరు వాగు ప్రాంత రైతులు తమ పొలాలు కాపాడుకునేందుకు రాత్రి, పగలు తేడా లేకుండా శ్రమిస్తున్నారు. వోల్టేజీతో పాటు మధ్యలో కరెంట్ ట్రిప్ అవడం తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు చెబుతున్నారు.

జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలంలోని నవాబ్‌పేట రిజర్వాయర్ నుంచి దేవాదుల కాల్వల ద్వారా గుండాల మండలానికి సాగునీరు అందిస్తే తప్ప పంటలను రక్షించుకునేందుకు వేరే మార్గం లేదు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 4 దఫాలుగా సాగునీరు అందించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూశారని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. నేటి ప్రభుత్వం సాగునీరు అందిస్తామని చెప్పడమే తప్ప విడుదల చేయడం లేదని వాపోతున్నారు. నవాబ్‌పేట రిజర్వాయర్ ద్వారా సాగునీటిని పూర్తి స్థాయిలో విడుదల చేస్తే మండలంలోని చెరువులు, కుంటలు నిండి సాగుకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందంటున్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి పెట్టకపోవడంతో జనగామ జిల్లా దేవరుప్పుల, పాలకుర్తి ప్రాంతాలకు అక్కడి ప్రజాప్రతినిధులు నీటిని వాటాకు మించి తరలించుకు పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నవాబ్‌పేట రిజర్వాయర్ ద్వారా పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి గుండాల మండలానికి సాగునీరు అందించాలని వేడుకుంటున్నారు. తుర్కలశాపూరం గ్రామంలో కమ్మంపాటి సోమ సాయిలుకు చెందిన వరి చేలో శుక్రవారం గొర్రెలను మేతకు వదిలారు. సోమసాయిలు తన 2.5 ఎకరాల పొలంలో వరి సాగు చేశాడు. ఇటీవల భూగర్భ జలాలు పడిపోవడం, ఎండల తీవ్రత పెరగడంతో 2.5 ఎకరాలచేనుకు నీరందక పోవడంతో వరి చేనును గొర్రెలకు మేతగా వదిలేశాడు. నవాబ్‌పేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలానికి సాగునీటిని విడుదల చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

**బుద్ధారంలో ఎండుతున్న పొలాలు**

నల్లగొండ రూరల్,మార్చి 14 : నల్లగొండ మండలంలోని బుద్ధారం గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. దీంతో పలువురి రైతుల పంటలు పొట్ట దశలో ఎండిపోయే పరిస్థితి నెలకొంది. భూగర్భ జాలలు అడుగంటి, గత పది రోజులుగా బోర్లు ఎండిపోవడంతో రైతులు పొలాలను కాపాకునేందుకు ట్యాంకర్ల సాయంతో నీరందిస్తున్నారు. బుద్ధారం గ్రామానికి చెందిన రైతు తుమ్మల లింగస్వామి తన ఎకరంన్నర పొలంలో వరి నాటు పెట్టాడు. ప్రస్తుతం పొట్ట దశకు చేరుకునే సమయంలో బోర్లు ఎండిపోవడంతో ట్యాంకర్‌తో నీరందిస్తున్నాడు.

అదే విధంగా రైతులు చిలుకల పరమేష్, ఉదయ్ సైతం 10 ట్యాంకర్ల నీటిని తమ పొలాలకు పోశారు. ప్రభుత్వం బ్రాహ్మణ వెల్లెంల ద్వారా చెరువులు నింపుతున్నామని చెబుతున్నప్పటికీ పూర్తి స్థాయిలో కాల్వ నిర్మాణాలు చేపట్టకపోడంతో భూగర్భ జాలలు అడుగంటి, బోర్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్త చేస్తున్నారు. మరో 10 రోజుల్లో బుద్ధారంలో 100 ఎకరాల్లో పూర్తిగా పంటలు ఎండిపోయే ప్రమాద ఉందని వారు పేర్కొన్నారు.

బుద్ధారంలో ఎండుతున్న పొలాలు

నల్లగొండ మండలంలోని బుద్ధారం గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. దీంతో పలువురి రైతుల పంటలు పొట్ట దశలో ఎండిపోయే పరిస్థితి నెలకొంది. భూగర్భ జాలలు అడుగంటి, గత పది రోజులుగా బోర్లు ఎండిపోవడంతో రైతులు పొలాలను కాపాకునేందుకు ట్యాంకర్ల సాయంతో నీరందిస్తున్నారు. బుద్ధారం గ్రామానికి చెందిన రైతు తుమ్మల లింగస్వామి తన ఎకరంన్నర పొలంలో వరి నాటు పెట్టాడు. ప్రస్తుతం పొట్ట దశకు చేరుకునే సమయంలో బోర్లు ఎండిపోవడంతో ట్యాంకర్‌తో నీరందిస్తున్నాడు. అదే విధంగా రైతులు చిలుకల పరమేష్, ఉదయ్ సైతం 10 ట్యాంకర్ల నీటిని తమ పొలాలకు పోశారు. ప్రభుత్వం బ్రాహ్మణ వెల్లెంల ద్వారా చెరువులు నింపుతున్నామని చెబుతున్నప్పటికీ పూర్తి స్థాయిలో కాల్వ నిర్మాణాలు చేపట్టకపోడంతో భూగర్భ జాలలు అడుగంటి, బోర్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్త చేస్తున్నారు. మరో 10 రోజుల్లో బుద్ధారంలో 100 ఎకరాల్లో పూర్తిగా పంటలు ఎండిపోయే ప్రమాద ఉందని వారు పేర్కొన్నారు.





## భార్య, గర్ల్‌ఫ్రెండ్ మధ్య 61వ బర్త్ డే వేడుక జరుపుకున్న అమీర్ ఖాన్

బాలీవుడ్ 'మిస్టర్ పర్‌ఫెక్ట్' అమీర్ ఖాన్ తన 61వ పుట్టినరోజును (మార్చి 14) కుటుంబ సభ్యుల మధ్య ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. ఎలాంటి ఆడంబరాలు లేకుండా కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య ఆయన ఈ వేడుకను నిర్వహించడం విశేషం. ఇంట్లోనే జరిగిన ఈ సాదాసీదా సెలబ్రేషన్స్‌లో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ వేడుకలో అమీర్ ఖాన్ ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో పాటు ఆయన పిల్లలు జునైద్ ఖాన్, ఐరా ఖాన్, ఆజాద్ రావు ఖాన్ పాల్గొన్నారు. విశేషమేమిటంటే, అమీర్ ఖాన్ ఇద్దరు మాజీ భార్యలు రీనా దత్తా మరియు కిరణ్ రావు కూడా ఈ పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి ఆత్మీయంగా గడపడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన వీడియోను టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆయన తన భార్య సఫా బేగ్‌తో కలిసి ఈ వేడుకకు హాజరయ్యారు. వీడియోలో అమీర్ ఖాన్ సింపుల్‌గా స్ట్రిప్డ్ టీ-షర్ట్, బ్లాక్ ప్యాంట్‌లో కనిపించగా, గౌరీ స్ప్రాట్ గ్రీన్ కలర్ డ్రెస్‌లో మెరిశారు. కేక్ కట్ చేసే సమయంలో ఐరా ఖాన్ కొవ్వొత్తికి బదులుగా లైటర్ వెలిగించగా, అమీర్ దానిని ఊదుతూ నవ్వులు పూయించారు. అనంతరం ఐరా తన తండ్రి ముఖానికి కేక్ పూసి సరదాగా అల్లరి చేసింది. తర్వాత అమీర్ తన చేతులతో ముందుగా ఆజాద్‌కు, ఆ తర్వాత ఐరా, గౌరీ, జునైద్‌లకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ పఠాన్ స్పందిస్తూ, "అమీర్ భాయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఐరా ఖాన్ తన అగత్సు ఫౌండేషన్ ద్వారా మానసిక ఆరోగ్యంపై చేస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయం" అని పేర్కొన్నారు. అమీర్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా సినీ పరిశ్రమ నుంచి కూడా పెద్ద ఎత్తున శు భాకాంక్షలు వెల్లువెత్తాయి. కిరణ్ రావు అమీర్ ప్రొడక్షన్ హౌస్ వీడియోను షేర్ చేస్తూ, "నా ఫరెవర్ సికందర్‌కు పుట్టినరోజు శు భాకాంక్షలు" అని పేర్కొన్నారు. అలాగే అమీర్ ఖాన్‌తో కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన కాజోల్ కూడా పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆయనకు విష్ చేశారు. ఇదిలా ఉంటే, లాల్ సింగ్ చడ్డా తర్వాత కొంత విరామం తీసుకున్న అమీర్ ఖాన్ గత ఏడాది 'సితారే జమీన్ పర్'తో మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. ప్రస్తుతం ఆయన నిర్మాణ రంగంలోనూ బిజీగా ఉన్నారు.ప్రస్తుతం సన్నీ డియోల్ నటిస్తున్న 'లాహోర్ 1947' చిత్రాన్ని అమీర్ ఖాన్ నిర్మిస్తున్నారు. అలాగే ఈ ఏడాది జనవరిలో విడుదలైన 'హ్యాపీ పటేల్: ఖతర్నాక్ జాసూస్'లో అతిథి పాత్రలో కనిపించారు.

## బాలీవుడ్‌లో మరో ఛాన్స్.. రాజ్‌కుమార్ రావుతో కీర్తి సురేష్ 'రఫ్తార్' రిలీజ్ డేట్ ఫిక్స్

సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ ఇప్పుడు బాలీవుడ్‌లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. తెలుగు, తమిళ భాషల్లో అగ్ర హీరోలతో సినిమాలు చేసిన ఆమె ఇటీవల హిందీ చిత్రాల్లో కూడా అవకాశాలు అందుకుంటోంది. ఈ క్రమంలో తాజాగా ఆమె నటించిన మరో హిందీ సినిమా 'రఫ్తార్' విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావుకు జంటగా కీర్తి సురేష్ నటించిన తాజా చిత్రం 'రఫ్తార్'. వెండితెరపై ఈ ఇద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రమిది. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే బాలీవుడ్‌లో మంచి నటుడిగా గుర్తింపు పొందిన రాజ్‌కుమార్ రావుతో కీర్తి జోడీ ఎలా ఉంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన విడుదల తేదీని ప్రకటించారు. 'రఫ్తార్' సినిమాను జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. యాక్షన్, ఎమోషన్ మిళితంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. అమెజాన్ వీ+వీ స్టూడియోస్, ఎ క్యాంపె ఫిల్మ్స్ సంస్థలపై ఈ సినిమా రూపొందుతోంది. దర్శకుడు ఆదిత్య నింబల్కర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి రాజ్‌కుమార్ రావు భార్య పత్రలేఖ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటివరకు సినిమా నుంచి హీరో, హీరోయిన్ ఫస్ట్ లుక్‌లు విడుదల కాకపోయినా పోస్టర్‌ను బట్టి ఇది డెప్త్ ఉన్న కథగా ఉండబోతుందని తెలుస్తోంది. సినిమాలో రాజ్‌కుమార్ రావు ఓ యువకుడిగా కనిపించగా, అతనికి సమానంగా పోటీ ఇచ్చే బలమైన పాత్రలో కీర్తి సురేష్ కనిపించనుందని సమాచారం. ఈ చిత్రంలో రాజ్‌కుమార్ రావు, కీర్తి సురేష్‌తో పాటు అనురాగ్ ఠాకూర్, రోహన్ వర్మ, తన్యా మానిక్తలా, రజత్ కపూర్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కథకు అనుగుణంగా విభిన్నమైన పాత్రలు ఈ సినిమాలో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే రాజ్‌కుమార్ రావు ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. త్వరలోనే ఆయన నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానున్న 'టోస్టర్' అనే సినిమాలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ఆయన సరసన సన్యా మల్హోత్రా హీరోయిన్‌గా నటిస్తోంది. ఫరా ఖాన్, అభిషేక్ బెనర్జీ, అర్చనా పూరన్ సింగ్ వంటి నటీనటులు కూడా ఇందులో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మొత్తానికి 'రఫ్తార్' సినిమా ద్వారా కీర్తి సురేష్ మరోసారి బాలీవుడ్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ఆమెకు హిందీ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తీసుకువస్తుందా లేదా అనేది చూడాలి.



## ఆనంద్ దేవరకొండ బర్త్ డే.. వదినమ్మ రష్మిక స్పెషల్ విషెస్



ఇటీవలే టాలీవుడ్ జంట రష్మిక- విజయ్ దేవరకొండ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన గ్రాండ్ వెడ్డింగ్‌లో ఈ లవ్ బర్డ్స్ ఒక్కటయ్యారు. ఇరువురి సంప్రదాయ పద్ధతుల్లో వీరిద్దరి పెళ్లి వేడుక గ్రాండ్‌గా జరిగింది. ఈ పెళ్లిలో ?అత్యంత సన్నిహితులు, బంధుమిత్రులు మాత్రమే సందడి చేశారు. తాజాగా ఇవాళ విజయ్ తమ్ముడు ఆనంద్ దేవరకొండ బర్త్ డే కావడంతో వదినమ్మ రష్మిక స్పెషల్ విషెస్ తెలిపింది. మరిది ఆనంద్ దేవరకొండతో కలిసి డ్యాన్స్ చేసింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విజయ్ దేవరకొండతో పెళ్లి తర్వాత ఆనంద్ జరుపుకుంటోన్న తొలి పుట్టనరోజు కావడం మరో విశేషం.



## నభా నటేశ్ నాగబంధం.. నమోరే సాంగ్ రిలీజ్

విరాట్ కర్ణ, నభా నటేశ్, ఐశ్వర్య మీనన్ ప్రధానపాత్రల్లో వస్తోన్న తాజా నాగబంధం. ఈ మూవీకి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ఈ సినిమాలో జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేశారు. నమో రే నమోరే అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు శ్రీ హర్ష లిరిక్స్ అందించగా.. జునైద్ కుమార్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్‌ను సింధూజ శ్రీనివాసన్, ఐశ్వర్య దరూరి
ఆలపించారు. ఈ మూవీని ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ పతాకంపై కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా రిలీజైన నమో రే పాటను అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని ప్రతిబింబించే భారీ సెట్లో చిత్రీకరించారు. ఆ నారాయణుడిని కీర్తిస్తూ సాగే ఈ ఆధ్యాత్మిక పాటకు వెయ్యి మంది డ్యాన్సర్స్ పాల్గొనగా.. భారతీయ నృత్య కళల వైవిధ్యం, ఐక్యతను ప్రతిబింబించేలా అద్భుతమైన విజువల్స్‌తో ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోంది.



## టాప్ ప్లేస్‌లో ఓజీ హీరోయిన్ మూవీ.. టాలీవుడ్ నిర్మాత ప్రశంసలు

ఓజీ హీరోయిన్ ప్రియాంక మోహన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం మేడ్ ఇన్ కొరియా. ఆర్.ఏ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ మూవీ మార్చి 12న నేరుగా నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చేసింది. తన కోరికతో కొరియా వెళ్లిన యువతి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొందన్న కోణంలో ఈ మూవీని తెరకెక్కించారు. ప్రస్తుతం ఈ మూవీపై పలువురు స్టార్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. కోలీవుడ్ ప్రముఖులు ముఖ్యంగా ప్రియాంక మోహన్ నటనను కొనియాడుతున్నారు. తాజాగా ఈ చిత్రంపై టాలీవుడ్ నిర్మాత సూర్యదేవర నాగవంశీ సైతం ట్వీట్ చేశారు. మనసుకు నచ్చే అద్భుతమైన కథనం, దృశ్యాలు, ప్రియాంక మోహన్ పాత్రలోని అమాయకత్వం ప్రత్యేకంగా నిలిచిందన్నారు. ప్రియాంక మోహన్ చాలా అద్భుతంగా నటించారని అన్నారు. డైరెక్టర్‌తో పాటు చిత్రబృందానికి అభినందనలు చెబుతూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఈనెల 12న స్ట్రీమింగ్ వచ్చేసిన ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో దూసుకెళ్తోంది. ఇండియన్ సినిమాల జాబితాలో నంబర్‌వన్‌గా ట్రెండ్ ?అవుతోంది. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులో ఉంది. ఇంకెందుకు ఆలస్యం.. వెంటనే ఈ మూవీని ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయండి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,